

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 8 | నవంబర్ | 2025 | పేజీలు : 19


# పోటెత్తిన భక్తజనం



భక్తి శ్రద్ధల నడుమ జాతర నాలుగో రోజు వైభవం

స్వామి వారికి నిత్యపూజలు, మొక్కుబడుల చెల్లింపు


జనసంద్రమైన బుగులోని గుట్టలు

నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు(జాతర)

**రేగొండ, నవంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య):** కొండల్లో కొలువై భక్తుల కోరికలు తీర్చి వారి కొంగు బంగారం చేసే శ్రీ బుగులోని వెంకన్న జాతరకు శుక్రవారం భక్తజనం పోటెత్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులోని గుట్టల్లో జరుగుతున్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు (జాతర) నాలుగో రోజు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా కొనసాగాయి. ఉదయం నుంచే గుట్టలపై భక్తుల రద్దీ కిక్కిరిసిపోయింది. వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు మిగతా 2లో..

## ఎన్ఐటి వరంగల్ విద్యార్థికి 1.27 కోట్ల దేశీయ ప్యాకేజి

ప్రారంభ దశలోనే కొత్త రికార్డు



2 లో

## క్రిమినల్ సూరి అండ్ గ్యాంగ్ అరెస్ట్

నిందితులనుంచి పిస్థల్,కత్తి స్వాధీనం

సూరిపై 45 క్రిమినల్ కేసులు

వరంగల్ అడ్డాగా హత్యలకు ప్లాన్

సూరి ఆగడాలకు చెక్ పెట్టిన వరంగల్ పోలీసులు


వివరాలు వెల్లడించిన డిసిపి అంకిత్ కుమార్

2 లో




19 వ సంవత్సరంలో దిగ్విజయంగా అడుగుపెడుతున్న
సూర్య దినపత్రికకి హృదయపూర్వక శుభాకాంక్షలు

చిదురాల వేణుగోపాల్



సత్యసాయి ట్రేడర్స్

మా వద్ద: సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, పేయింట్స్ & సానిటరీ ఐటమ్స్,
పవర్ లైన్ మెటీరియల్స్, ఎలక్ట్రికల్ & ఇంజనీరింగ్ సామాన్లు లభించును




గ్రా॥, మం॥ పర్వతగిరి చౌరస్తా, కల్లెడ రోడ్, జి॥వరంగల్



SRI SHIVANI COLLEGE OF PHARMACY

Near Doctor's Colony, Mulugu Road, Warangal.
(Approved by PCI, New Delhi, Government of Telangana State, Affiliated to Kakatiya University)
Website: www.sscpwgl.com Email ID: sscpwgl@gmail.com
Contact : 0870-2976777, 9866921912

B. Pharmacy & Pharm. D Category-B admissions 2025-2026

Inviting applications from the eligible candidates for Category-B admissions into M.Pharmacy, B.Pharmacy & Pharm.D courses for the academic year 2025-2026 on or before (For M.Pharmacy Course – 10.11.2025 and For B.Pharmacy & Pharm.D Courses – 20.11.2025). The admissions will be conducted as per the guidelines from the TSCHE, Hyderabad. Category - B admissions is not eligible for fee reimbursement/scholarship. Eligible candidates attend the Category-B admissions process from 07.11.2025 with all original certificates and two sets Xerox copies.

Sd/- Management

# పోటెత్తిన భక్తజనం




మొదటి పేజీ తరువాయి..

కూర్మాచలం వెంకటేశ్వర్లు వేదమంత్రాల మధ్య స్వామివారికి నిత్య పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు దీపాలు, టెంకాయలు, పాలు, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం కోసం ప్రార్థనలు చేశారు.

### ఆధ్యాత్మికతతో పాటు వినోదం కూడా

జాతరలో ఆధ్యాత్మిక ఉత్సాహంతో పాటు వినోద వాతావరణం కూడా కనిపించింది. గుట్టల చుట్టుపక్కల ఏర్పాటు చేసిన జెయింట్ వీల్, ఆటపాటల స్టాళ్లు, చిన్నపిల్లల ఆటలు, గ్రామీణ బజార్ భక్తులను ఆకట్టుకున్నాయి. పశువుల బండ్లు, పల్లె వాతావరణం, గుట్టల నడుమ





మెరిసిన వెలుగులు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు

జాతర ముగింపు దశకు చేరుతుండటంతో శుక్రవారం భక్తుల రద్దీ మరింతగా పెరిగింది. నేడు(శనివారం) సాయంత్రం 4 గంటలకు స్వామివారిని గుట్టపై ఉన్న ఆలయం నుండి రథంపై అర్చకుల ఇంటికి తీసుకెళ్తారు. ఈ కార్యక్రమంతో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగిన బుగులోని జాతర ముగింపు కానుంది. జాతర విజయవంతంగా కొనసాగేందుకు ఆలయ కార్యనిర్వాహణాధికారి, జాతర కమిటీ, స్థానిక అధికారులు, పోలీసులు, అటవీ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అర్చకులు, గ్రామ కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టి భక్తులకు నిరంతర దర్శన సౌకర్యాలు కల్పించారు.



## క్రిమినల్ సూరి అండ్ గ్యాంగ్ అరెస్ట్




గీసుగొండ, నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): మోస్ట్ వాంటెడ్ రౌడీ షీటర్ సూరి అలియాస్ దాసరి సురేందర్ అలియాస్ మోహిత్ను వరంగల్ పోలీసులు అరెస్ట్ చేశారు.(సూరి)సురేందర్తో పాటు అతని అనుచరులు ఏడుగురిని వరంగల్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రెండు రివాల్వర్లు,మూడు మ్యాగజైన్స్,ఒక బుల్లెట్,ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నారు.శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ లారీ డ్రైవర్ను సూరి గ్యాంగ్ గన్తో బెదిరించిన విషయం తెలిసిందే. రౌడీ షీటర్ సూరిపై 45కు పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయి.రాచకొండ కమిషనరేట్ నుంచి సూరిపై సిటీ బహిష్కరణ వేటు పడింది.దీంతో గత కొన్ని నెలలుగా వరంగల్ అడ్డాగా ఈ గ్యాంగ్ నేరాలకు పాల్పడుతోంది.

## ఎన్ఐటి వరంగల్ విద్యార్థికి 1.27 కోట్ల దేశీయ ప్యాకేజి

### ప్రారంభ దశలోనే కొత్త రికార్డు

హనుమకొండ , నవంబర్ 07, మేజర్ న్యూస్, వరంగల్ ఎన్ ఐటి లో శుక్రవారం జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఫైనలియన్ చదువుతున్న నారాయణ త్యాగి అనే విద్యార్థి క్యాంపస్ సెలక్షన్ లో రూ. 1.27 కోట్ల వార్షిక ప్యాకేజితో ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఇది ఎన్ ఐటి వరంగల్ చరిత్రలో ఇప్పటి వరకు నమోదైన అత్యధిక ప్యాకేజి . ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన విద్యార్థి మొహమ్మద్ నహిల్ నష్వాన్ 1 కోటి సిటిసితో దేశీయ ఆఫర్ ను పొందారు. భారీ ప్యాకేజి తో ఉద్యోగానికి ఎంపికైన నారాయణ త్యాగిని, మొహమ్మద్ నహిల్ నష్వాన్ ను నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుభుతి , అద్యాపక బృందం , విద్యార్థులు అభినందించారు. ఈ ఘనతతో ఎన్ఐటి వరంగల్ దేశంలోని అగ్రశ్రేణి ఇంజనీరింగ్ విద్యా సంస్థల్లో ఒకటిగా నిలబెట్టామని తెలిపారు.

# బయోగ్యాస్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచండి



### నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి బయోగ్యాస్ ప్లాంట్ పరిశీలన

వరంగల్ టౌన్, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: బయోగ్యాస్ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల బయోగ్యాస్ విద్యుత్ ప్లాంట్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ అధికారులను ప్లాంట్ నిర్వహణ తీరును అధికారులను ఆడిన క్రమం లో ప్లాంట్ సామర్థ్యం రెండు టన్నులు అని ప్రస్తుతం 1.5 టన్నుల సామర్థ్యంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ప్లాంట్



నుండి కార్యాలయం లోగల పాత భవనం లోని మొదటి అంతస్తుకు ఈ ప్లాంట్ నుండే విద్యుత్ సరఫరా జరుగుతుందని తెలుపగా ప్లాంట్ సామర్థ్యాన్ని 2 టన్నుల కు పెంచాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలెట్ల మారుతున్నయంటే..!

### నిత్యం పంచాయితీ లతో ఆగమాగం

### కొంతమందికి పంచాయితీ లె బ్రతుకుదెరువు

### బ్రతుకుదెరువు కు పట్నం వెళ్తున్న నిజాయితీ పరులు

### కన్నీరు కారుస్తున్న పల్లెలు




కమలాపూర్ నవంబర్ మేజర్ న్యూస్ సూర్య :గ్రామీణ ప్రాంతాలలో 25 ఏండ్ల కు ముందు ఉన్నకాడికి ఉన్నంతలో వ్యవసాయం చేసుకుని కలో గంజో తాగి ప్రశాంతంగా ఉండేది. బావ, బావమరిది,అత్త మామ,బాబాయ్ చిన్నమ్మ అనుకుంటూ కులంతో మతంతో సంబంధం లేకుండా వరుసలతో పలకరించుకుంటూ కష్ట సుఖాల్లో ఒకరికొకరు ఆసరాగా ఉంటూ సంతోషంగా ఉండే పల్లెలు. 2000 సంవత్సరం తరువాత నుండి కమలాపూర్ మండలం లోని కొన్ని పల్లెల్లో కష్టాలు మొదలయ్యాయి. భర్త చేతిలో భార్య వరకట్నం వేధింపులకు గురవుతూ ఎంత నరకం అనుభవిస్తూ కుమిలిపోతుందో ఈ రోజుల్లో కొద్ది మంది వ్యక్తుల కారణంగా పల్లెలు అలానే కుమిలిపోతున్నాయి. పురిటి నొప్పుల సమయంలో తల్లి ఎంత తల్లడిల్లుతుందో పల్లెలు అలా తల్లడిల్లుతున్నాయి. తెల్ల చొక్కాలు వేసుకుని పగటి వేషగాళ్లలగా మారి పంచాయితీ ల పేరుతో కాలం వెళ్లదీస్తున్నారు. వచ్చేది చిన్న సమస్య అయిన నెల రోజులు పూట గడవటం కోసం బాధితుల రక్తాన్ని తాగుతున్నారు. కాల క్రమేణా పల్లెల్లో అది రాజకీయంగా మారి పార్టీల పేరుతో పంచాయితీలు మొదలెట్టారు. ఎవరు ఎక్కడ దొరుకుతారని ఒకరికోసం ఒకరు చూస్తూ సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. పెద్ద మనుషులుగా వారి మధ్య ఉన్న విభేదాలకు సామాన్యుడు బలవుతున్నాడు. సమస్య చిన్నదే అయినా పెద్ద మనుషుల వారి ఆధిపత్యం కోసం వాయిదా లు వేసుకుంటూ పబ్బం గడుపుతున్నారు. ఇవన్నీ చూసి కొద్ది మంది చదువుకున్న వారు,జ్ఞానులు పల్లెలు వదిలి భారంగానే పట్టణాలకు పయనం కడుతున్నారు. ఎట్లుండే నా పల్లె ఎట్లాయి పాయేరా అంటూ రోదిస్తున్నారు. కానీ ఇక్కడ సామాన్య ప్రజలు గమనించాల్సిన అవసరం ఉంది. పెద్ద మనుషులుగా చెలామణి అవుతున్న వారంతా నీ పార్టీ నా పార్టీ అంటూ నువ్వెంత అంటే నువ్వెంత అనుకుంటూ తెరచాటు రాజకీయాలు చేస్తున్నారు. సమస్య సృష్టించేది వాళ్ళే మళ్ళీ పరిష్కరించేది వాళ్ళే. సమస్య చెప్పుకోవడానికి వస్తే చాలు చిన్న దాన్ని కూడా పెద్దగా చేసి సామాన్యుడి రక్తాన్ని టానిక్ లా తాగుతున్నారు. కొద్ది మంది అయితే పంచాయితీ లె జీవన విధానం గా మారింది. భరించలేక పోలీస్ స్టేషన్ కు వెళ్తే అక్కడ న్యాయం జరగదు. బయట మాట్లడుకోండి అంటూ వెనక్కి పంపిస్తారు. కోర్టు చుట్టూ తిరగలేక మళ్ళీ పెద్ద మనుషులె దిక్కుగా మారాయి పల్లెలు. సమస్య వస్తే ఒకరికి ఒకరు కూర్చుని మాట్లాడుకుంటే పరిష్కారం అవుతుంది. మారాల్సింది మనమే అని గుర్తెరిగిననాడు పల్లె మురిసిపోతుంది. ఆలోచించు ఓ సామాన్యుడా ? పెద్ద మనిషి అనే పదానికి పులిస్టాప్ పెట్టు..!

# గంగదేవి పల్లిని సందర్శించిన నేపాల్ బృందం




### గ్రామ అభివృద్ధిపై అధ్యయనం

### గ్రామ అభివృద్ధిని వివరించిన

### డిటియం మేనేజర్ కుసం రాజమౌళి

### 150 ఏళ్ల వందేమాతరం వేడుకల్లో పాల్గొని గీతాన్ని

### ఆలపించిన నేపాల్ దేశస్థులు



గీసుగొండ నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఆదర్శగ్రామం గంగదేవిపల్లి గ్రామంలో జరిగిన అభివృద్ధిని తెలుసుకునేందుకు నేపాల్ దేశంలోని 15 స్వచ్ఛంద సంస్థలకు చెందిన 17 మందితో కూడిన బృందం జానక్ కర్కి ఆధ్వర్యంలో బాలవికాసం ట్రస్టు ఆధ్వర్యంలో గంగదేవిపల్లిని సందర్శించారు.కాగా 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వందేమాతరం గీతాన్ని విద్యార్థులతో కలసి ఆలపించారు.అనంతరం గ్రామంలో పర్యటించి ఇక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూసం రాజమౌళిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నేపాల్ దేశానికి చెందిన త్రిబేని కుమార్ యాదవ్,జనక్ కర్కి,రుక్మణి కర్కి,అర్చన చౌదరి,గణేష్ బహదూర్ ఠాకూరి,విష్ణు ప్రసాద్ కున్వర్, ఉమేష్ న్యాపానే,బినోద్ కుమార్ బిషుంకే,హరి నారాయణ్ ప్రసాద్ షా,సంజయ్ కుష్వాహ షాహి,శత్రుఘ్న సింగ్,దివాకర్ ఝా,రౌనక్ రాజ్ సర్రాఫ్ సనో,శ్యామ్ సుందర్ సింగ్,చందనీ షా,శ్యామ్ కుమారి సాహ్,సిర్జానా బస్నెట్ ఉన్నారు.వారి వెంట జిల్లా శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి,బాలవికాసం ట్రస్టు ప్రతినిధి సింగారెడ్డి సునీత తదితరులు,గ్రామ ప్రజలు ఉన్నారు.



## అభివృద్ధి సాధించడానికి అధికారులకు ప్రత్యేక శ్రద్ధ అవసరం

### నీతి ఆయోగ్ కేంద్ర ప్రభారీ అధికారి అన్వేష్ కుమార్



ములుగు ప్రతినిధి, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి సాధించడానికి అధికారులు గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, క్షేత్రస్థాయిలో ఉన్న సవాళ్లను గుర్తించి ప్రజల జీవితాల్లో త్వరితగతిన మార్పు తీసుకురావాలని నీతి ఆయోగ్ కేంద్ర ప్రభారీ అధికారి, వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రటరీ అన్వేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ములుగు కలెక్టరేట్లో కన్నాయిగూడెం బ్లా ఆయన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ సంపత్ రావు లతోపాటు తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం కింద ఆరోగ్యం, పోషకాహారం, వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి వంటి ఐదు ప్రధాన రంగాల్లో సాధించిన పురోగతిని ఆయన సమీక్షించారు. గర్భిణీ స్త్రీల ప్రథమ త్రైమాసిక నమోదు, సంస్థాగత ప్రసవాలు, పిల్లల్లో పోషకాహార లోపం తగ్గింపు, అంగన్వాడీ సదుపాయాలు, కిసాన్ క్రెడిట్ కార్డుల పంపిణీ, సూక్ష్మ నీటిపారుదల విస్తరణ, సాయిల్ హెల్త్ కార్డులు, పశువుల టీకాలు, ప్రతి ఇంటికి కుళాయి నీటి కనెక్షన్, ఓడీఎఫ్ ప్లస్ గ్రామాల ప్రకటన, భారత్నెట్ కనెక్టివిటీ, పీఎంఏవై గృహాల నిర్మాణ పురోగతి, స్వయం సహాయక బృందాలకు రివాల్వింగ్ ఫండ్ మంజూరు, కొత్త ఎస్ హెచ్ జిల ఏర్పాటు, ఆర్థిక అక్షరాస్యత వంటి అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం విజయవంతం కావడానికి కేంద్ర-రాష్ట్ర పథకాల కలయిక, అధికారుల మధ్య సహకారం, బ్లాక్ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ కీలకమని అన్నారు. కన్నాయిగూడెం బ్లాక్లో అధికారుల అంకితభావం అభినందనీయమని, అయితే కీలక సూచికల్లో వేగవంతమైన పురోగతి సాధించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సవాళ్లను గుర్తించి లక్షిత చర్యల ద్వారా ప్రజల జీవితాల్లో త్వరితగతిన మార్పు తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్ష స్థానిక పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని పెంచి అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, నీతి అయోగ్ బ్లాకు కోఆర్డినేటర్ రవీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరావుపేట ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ గీతాలాపన



గోవిందరావుపేట, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం గేయ రచన 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా గోవిందరావుపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిలువేరు వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. కార్యాలయ సిబ్బంది సమిష్టిగా వందేమాతరం పూర్తి గీతాన్ని పాడి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందని, ప్రతి భారతీయుడు దానిని గౌరవంగా ఆలపించాలని పేర్కొన్నారు.



## కలెక్టరేట్లో వందేమాతరం

# సామూహిక గీతాలాపన



ములుగు ప్రతినిధి,నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య : మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందే మాతరం జాతీయ గీతానికి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి వందే మాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశభక్తి భావాన్ని ప్రజల్లో మరింతగా పెంపొందించేందుకు, భారత చరిత్రలో వందే మాతరం గీతానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తు చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, కలెక్టరేట్ ఆవరణంలోని కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో

# వందేమాతరం గీతాలాపన

### వందేమాతరం గీతాన్ని ఆలపించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా అధికారులు, ఉద్యోగులు




హనుమకొండ, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం వందేమాతరం గీతాలాపన చేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి గీతం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతంత్రోద్యమంలో దేశవాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు. కార్యక్రమం లో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్య నారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ గౌస్ హైదర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కొనుగోలు లో ఆలస్యం ఉండద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

రఘునాథపల్లి, నవంబర్ 7 ,మేజర్ న్యూస్ సూర్య: కనుగొనులో ఆలస్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం రఘునాథ్ పల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికం గా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్రం





లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్ లను పరిశీలించి ఎప్పటికప్పుడు వచ్చే ధాన్యం వివరాలను అలాగే కొనుగోలు అయిన వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అకాల వర్షాల నేపథ్యంలోతేమ వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన మిల్లు లకు తరలించాలన్నారు.సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో పెట్టుకోవాలని, వర్షం వచ్చే సూచనలు తెలిసినప్పుడు కేంద్రం లో ఉన్న ధాన్యం తడవకుండా వెంటనే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



తాడ్వాయి నవంబర్ 07మేజర్ న్యూస్ సూర్య : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం మంత్రి సీతక్క, తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ నాయకత్వంలో బోరబండ ప్రాంతంలో విస్తృత ప్రచారం చేశారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని వారు ఆశాబావం వ్యక్తం చేశారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు వివరించారు.ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అర్రేం లచ్చు పటేల్,ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్రావు,పిఎసిఎస్ మాజీ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ హుస్సేన్, యూత్ అధ్యక్షులు కోడి సతీష్ కుమార్,మాజీ సర్పంచ్ మంకిడి నర్సింహా స్వామి,బెజ్జూరి శ్రీనివాస్, ఇర్సవడ్ల నారాయణ,మల్లూరు ఆలయ కమిటీ డైరెక్టర్ పల్నాటి సత్యం, డైరెక్టర్ ఆశడపు మల్లయ్య,యానాలా సిద్దిరెడ్డి, దాయ వెంకన్న,శివానంద్, సాంబాశివరావు, సాయి రెడ్డి, జంపన్న,మర్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ సాంకేతికతతో ఉన్నత శిఖరాలు అధిరోహించండి

### కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు ప్రతినిధి, నవంబర్7, మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులు చదువుకోవడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. విద్యార్థినులకు సూచించారు. ములుగు మండలం జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాలలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్. (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కార్యక్రమం కింద జిల్లా పరిధిలోని చిన్న బోయినపల్లి, కర్లపల్లి, లక్ష్మీనగరం, ఏకే గణపురం, జగ్గన్నపేట, మేడారం, తాడ్వాయి చిరుతపల్లి-1, ఊరటం, కే.జీ.వీ. కన్నాయిగూడెం తొమ్మిది ఆశ్రమ పాఠశాలలకు డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాలను అందజేశారు. ఈ పరికరాలను జిల్లా కలెక్టర్ సమక్షంలో (బెల్) హైదరాబాద్ జనరల్ మేనేజర్ కే. శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా





కలెక్టర్ మాట్లాడుతూ ములుగు వంటి దూరప్రాంతాల్లో డిజిటల్ విద్యా సదుపాయాలు అందించడం ప్రశంసనీయమని, గిరిజన విద్యార్థులకు ఇది సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకునే గొప్ప అవకాశం అని తెలిపారు. జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ డిజిటల్ క్లాస్ రూమ్ పరికరాలు విద్యార్థుల భాషా నైపుణ్యాలు, సబ్జెక్టు అవగాహన పెంపుకు తోడ్పడతాయని అన్నారు. అనంతరం స్కూల్నెట్ ఇండియా లిమిటెడ్ అకాడమిక్ మేనేజర్ నర్సింగ్ దాస్ తొమ్మిది ఆశ్రమ పాఠశాలల హెడ్మాస్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏటూరునాగారం డీడీ జనార్ధన్, ఏటిడీఓ అజయ్కుమార్, ఏసీఎంఓ కోడి రవీందర్, హెడ్మిస్ట్రెస్ ఎస్. రమాదేవి, మహిళా జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, (బెల్) సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం శబ్దం ఆత్మవిశ్వాసం నింపుతుంది

## వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

వర్ధన్నపేట నవంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : వందేమాతరం గేయం అనేది దేశమాత ఆరాధన అని, వందేమాతరం శబ్దం ఆత్మవిశ్వాసం నింపుతుందని, భవిష్యత్ కు సరికొత్త భరోసా ఇస్తుందని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. వందేమాతరం జాతీయ గీతాన్ని మహకవి శ్రీ బంకిమ్ చంద్ర చటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో కలిసి





వందేమాతరం సామూహిక గేయాలపన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వందేమాతరం గేయాలన అద్భుతమైన అనుభవం అన్నారు. వందేమాతరం గేయం లోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐకృత, సౌభ్రాతృత్వానికి ప్రతిక అని ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతి రోజు పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి క్రమశిక్షణ, ఐక్యత బావాలు మరింత బలపడతాయని కలెక్టర్ సత్యశారద పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని సూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి బావాన్ని పెంపోందిస్తుందని దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మరింత వేగవంతంగా సాగాలి



### ఇండ్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభించని చోట్ల ఎందుకు ప్రారంభం కాలేదో ఆ వివరాలను వారం రోజుల్లో అధికారులు అందజేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి మరింత వేగవంతంగా సాగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ, డిఆర్డిఓ, మెప్మా, ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.  ఈ సందర్భంగా జిల్లాలోని మండలాలు, మున్సిపల్ పరిధిలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, ఇంకా ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టని లబ్ధిదారుల సంఖ్య, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వారం రోజుల్లోగా ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 295 స్లాబ్ లెవెల్ వచ్చిన ఇండ్లు పది రోజుల్లో లబ్ధిదారులు పూర్తి చేసుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ఎస్ బి ఎం కింద  ఇందిరమ్మ లబ్ధిదారులను ఆ పథకాలకు అనుసంధానం చేయాలన్నారు. ఇంకా లబ్ధిదారులు ఎవరైనా మిగిలి ఉన్నట్లయితే వారిని త్వరగా గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాలకు సంబంధించి తక్కువ ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో లబ్ధిదారులకు రూ.లక్ష లోపు రుణాలను అందించి త్వరగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా అధికారులు తోడ్పాటును అందించాలన్నారు. 2బీహెచ్ కె ఇండ్ల కు లబ్ధిదారుల ఎంపికను వారం రోజుల్లో గుర్తించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పైలట్ గ్రామాలలో  ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను, గృహ నిర్మాణ శాఖ పీడీ హరికృష్ణ, మెప్మా పీడీ జోనా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్,  పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ, హౌసింగ్ డిఈలు రవీందర్, సిద్ధార్థ నాయక్, ఎంపీడీవోలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు

### వార్డెన్ కు షోకాజ్ నోటిసులు



వర్ధన్నపేట నవంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య  : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సత్యశారద తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, తరగతి గదులను, వంట శాలలను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్ లను తనిఖీ చేశారు. స్టోర్ రూమ్లో కాలం చెల్లిన రవ్వ ఉండడంపై వార్డెన్ పై అగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిటిడివోను దేశించారు. తాజా సరుకులను అందించాలని, హాస్టల్ పరిసరాలన శుభ్రతను పాటించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు, విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో కలెక్టర్ సత్య శారద మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెలో రాసి వేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య శిభిరాన్ని కలెక్టర్ సత్య శారద పరిశీలించి వైద్య సిబ్బందితో. విద్యార్థులతో మాట్లాడి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా మాట్లాడతూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి శిభిరాలు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ప్రధానో పాధ్యాయులు రామ్ దాస్, వార్డెన్ యాకుబ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల వందేమాతరం గీతాలాపన



వరంగల్ లీగల్: నవంబర్ 7: మేజర్ న్యూస్ (సూర్య)వందేమాతర గీతానికి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ల న్యాయవాదులు సామూహిక వందేమాతర గీతాలాపన చేశారు. ఓల్ బార్ అసోసియేషన్ హాల్ (మహాత్మాగాంధీ హాల్ ) లోజరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ మాట్లాడుతూ దేశభక్తి, ఏకత్వం, జాతి గౌరవానికి ప్రతీక అయిన వందేమాతర గీతం స్ఫూర్తిని ప్రతి భారతీయుడు తన ఆచరణలో ప్రతిబింబింపజేయాలని వరంగల్ బార్ అసోసియేషన్ ఆకాంక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## జల్సా డబ్బుల కోసం

# గంజాయి దందా

**145 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం**

**నలుగురు యువకుల అరెస్ట్**

**గంజాయి అమ్మిన,కొన్నా నేరమే**

**అసాంఘిక శక్తులపై సమాచారం ఇవ్వాలి**

**గీసుగొండ సీఐ - డి.విశ్వేశ్వర్**



గీసుగొండ నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): జల్సాలకు అలవాటు పడి గంజాయి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న నలుగురు యువకులను అదుపులోకి తీసుకుని గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు.సంఘటనకు సంబంధించి సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...భూపాలపల్లి జిల్లాకు చెందిన నేరేడుపల్లి గ్రామ నివాసి భోగి నవీణ్, రేగొండ మండలం జూబ్లీనగర్ గ్రామానికి చెందిన కటకం కళ్యాణ్ అలియాస్ పాల్ దినాకర్, గీసుగొండ మండల స్థంభంపల్లి గ్రామానికి చెందిన బెంబిరె అరవింద్,బెంబిరె మహేష్ అనే నలుగురు స్నేహితులు గంజాయి, మద్యపానం, జల్సాలకి అలవాటు పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాలోచనతో కలిసి హైదరాబాదు దూల్పేట్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి సుమారు 145 గ్రాముల ఎండు గంజాయి కొనుగోలు చేశారు.అట్టి గంజాయిని ఎక్కువ ధరకు అమ్మడానికి ధర్మారం గ్రామంలోని ఊర చెరువు సమీపంలో సంచరిస్తున్నప్పుడు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న గీసుగొండ పోలీస్ సిబ్బంది వారిని పట్టుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.గంజాయి లేదా ఇతర ఏ రకమైన మత్తు పదార్థాల వాడకం,రవాణా లేదా కలిగి ఉండడం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించడం జరగదని,అటువంటి వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని,మత్తు,మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎటువంటి సమాచారం ఉన్న పోలీసు వారికి నిరభ్యరంతరంగా తెలుపాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.

# అంబర్ గుట్కా అక్రమ దందా

**పట్టించుకోని అధికారులు**

**హోల్ సేల్ కిరాణం జనరల్ స్టోర్స్ లో అక్రమ దందా**

**అక్రమ గుట్కా అమ్మకాల పై ప్రశ్నిస్తే రాసుకోండి అంటూ సమాధానాలు**

**ఈ అంశంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని**

**కోరుతున్న స్థానికులు**

తొర్రూర్ నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మండల పరిధిలో అక్రమంగా అంబర్ గుట్కా అమ్మకాలు జరుగుతున్నాయి.ప్రభుత్వ నిషేధాన్ని పట్టించుకోకుండా మండల పరిధిలో విచ్చలవిడిగా అంబర్, గుట్కా, పాన్ మసాలా ప్యాకెట్లు అమ్మకాలు నిర్వహిస్తున్న అధికారులు చోద్యం చూడడం చర్చనీ అంశంగా మారింది. పట్టణంలోని రహదారి పక్కన చిన్న చిన్న కిరాణా దుకాణాలు, పాన్ షాపుల్లో ఈ నిషేధిత పదార్థాలు బహిరంగంగానే అమ్మకానికి పెట్టి అక్రమ ధనార్జన దేయంగా పనిచేస్తున్నారు.స్థానిక ప్రజలు చెబుతున్న వివరాల ప్రకారం, విద్యార్థులు, యువత వీటికి బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే ఈ పదార్థాలపై పోలీసు, ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలంటూ స్థానిక ప్రజలు



డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం కఠినంగా నిషేధించినప్పటికీ, పర్యవేక్షణ లోపం వల్ల వ్యాపారులు అడ్డంకిలేకుండా అడ్డగోలుగా ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై అధికారులు వెంటనే స్పందించి అక్రమ అంబర్ల గుట్కా అమ్మే షాపులపై తనిఖీలు చేపట్టి వారిపై కఠినమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# అమ్మ హాస్పిటల్, ఇమేజ్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ



తొర్రూర్ , నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక పట్టణ కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ అమ్మ హాస్పిటల్, ఇమేజ్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అత్యవసర సేవలకి సంబంధించిన ఫోన్ నంబర్స్ ని, వారు అంధించే సేవలకు తీసుకునే రుసుములకు సంబంధించిన దరల పట్టికను, ఆసుపత్రులలో పనిచెయు డాక్టర్ ల వివరాలు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, పిసిపిఎన్డిటి సర్టిఫికేట్ లను కూడా అందరికీ కనిపించే విదంగా ప్రదర్శించాలని, అలాగే ఫైర్ కు సంబంధించిన పరికరాలను అమర్చుకోవాలని తెలిపారు. పనిచేయు సిబ్బంది యొక్క వివరాలను, వారి యొక్క అర్హత సర్టిఫికెట్ ల ను ఆసుపత్రులలో వుంచాలని, ఒకవేళ సిబ్బంధిని గాని డాక్టర్ లను కానీ మార్చినట్లయితే, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయమునకు అట్టి వివరములు ముందు గానే తెలియ పరచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఇచ్చిన సర్టిఫికెట్స్ ను రెన్యూవల్ చేయించుకోవాలని అన్నారు. విదేశాలలో ఎంబిబిఎస్

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**

చదువుకొని వచ్చిన వారు భారత ప్రభుత్వం వారు నిర్వహించే అర్హత పరీక్ష ఉత్తీర్ణత చెందాలని, అంతేకాకుండా వారి డిగ్రీలు ఎంబిబిఎస్ కు మాత్రమే సమానమని ఎం.డి అని రాసుకోకూడధని ఒకవేళ ఎవరైనా అలా రాసి ప్రజలను తప్పుధోవ పట్టిస్తే వారిపైన క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. స్కానింగ్ సెంటర్ల వారు ప్రతి నెల 5వ తేదీ లోపు ఫామ్ ఎఫ్ లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలని, సరియైన విధంగా పూర్తిచేయాలని అదేవిధంగా వాటిని ప్రతిరోజూ పి సి పి ఎన్ డి పి వెబ్సైట్లో ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించిన వారిపై పిసిపి ఎన్డిటి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెచ్ ఈ ఓ కె.ఎల్. ఎన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# చెత్త తరలింపు వాహనాల సమాచారం యాప్ లో నమోదు చేయాలి



**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వెహికల్ షెడ్ ను ఆకస్మికం గా తనిఖీ చేసిన కమిషనర్**

వరంగల్ టౌన్, అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: చెత్త తరలింపు వాహనాల సమాచారం యాప్ లో నమోదు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా బాలసముద్రం లో నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి షెడ్ తో పాటు సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వాహన మరమ్మత్తుల సమాచారాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతం గా నిర్వహించడానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ చెత్త తరలింపు వాహనాల సమాచారంతో పాటు సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ పరిశీలన బ్రేక్ డౌన్ అయిన వాహనాల సమాచారాన్ని కమిషనర్ అడిగి తెలుసుకొని వాటిని ఇక్కడే పార్కింగ్ చేయాలని తెలిపారు. చెత్త తరలింపు పూర్తి కాగానే మధ్యాహ్నం 2 గంటల లోపు వాహనాలను వెహికల్ షెడ్ లో ఉంచాలని , మరమ్మత్తులకు గురి అయిన వాహనాలకు వెంటనే రిపేరింగ్ లు పూర్తి చేయించాలని పేర్కొన్నారు. టైర్ల పంక్చర్ ల నిర్వహణకు 3, రిపేరింగ్ లు చేయడానికి ముగ్గురు సిబ్బందిని కేటాయించాలని సూచించారు. ట్రాన్స్ఫర్ స్టేషన్లో నిర్వహణకు ప్రత్యేకంగా యాప్ ను రూపొందించడం జరిగిందని సమగ్ర సమాచారాన్ని అట్టి యాప్ లో ఇక్కడ బాధ్యతలు నిర్వహించు అధికారులు నమోదు చేయాలని అన్నారు. సమాచార నమోదు బాధ్యత అట్టి అధికారిదేనని నిర్దిష్ట సమయం లో చెత్త సేకరణ తరలింపు వాహనాలు వెళ్ళిపోవాలని సానిటరీ సూపర్ వైజర్ లు ఇన్స్పెక్టర్ లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. షెడ్ ఆవరణ లో వృధాగా పడి ఉన్న స్క్రాప్ కు వెంటనే టెండర్ పిలిచి క్లియర్ చేయాలని ,వాహనాల ఇన్సూరెన్స్ తో పాటు వాటికి రెగ్యులర్ సర్వీసింగ్ లు చేసేలా చూడాలని కమిషనర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ లు రవికుమార్, మాధవి లత ,డిఈ రాజ్ కుమార్ ,సానిటరీ సూపర్వైజర్ నరేందర్ ఏ ఈ సంతోష్ కుమార్, ఐసిసిసి ఇంచార్జి తేజస్వి తదితరులు పాల్గొన్నారు.



# వందేమాతరం గీతం 150 ఏళ్ల వేడుకలు

### సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీలో దేశభక్తి ఉత్సాహం



ములుగు ప్రతినిధి, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య:సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో వందేమాతరం గేయ రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతలు, బోధేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, 1875 నవంబర్ 7న బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి పునాది వేసిందని, దేశ ప్రజలలో దేశభక్తి జ్యోతిని వెలిగించిందని తెలిపారు. ఈ గీతం ప్రేరణతో అనేకమంది దేశభక్తులు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. విద్యార్థులలో దేశభక్తి, జాతీయ చైతన్యం పెంపొందించడంలో వందేమాతరం గేయం ఇప్పటికీ స్ఫూర్తిదాయకమైందని పేర్కొన్నారు. అనంతరం దేశ ప్రధానమంత్రి ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చేసిన ప్రసంగాన్ని విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది టీవీ ద్వారా వీక్షించారు.

# ఎల్లారెడ్డిపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: మండలం లోని ఎల్లారెడ్డి పల్లి గ్రామస్తుల, రైతుల సౌకర్యార్థం గ్రామంలోని భద్రకాళి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కొలనుపాక పద్మ, సెంటర్ ఇంచార్జ్ గంద్రకోట సుమలత ల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం ధర్మ, సీసీ బీమా నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా నేరుగా గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించి లబ్ధి పొందాలని అన్నారు. కోసిన ధాన్యాన్ని తేమశాతం ఎక్కువ లేకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సెంటర్ ఇంచార్జ్ సుమలత తగు జాగ్ర త్తలు తీసుకోవాలని వారు ఆదేశించారు. అదేవిధంగా వీ ఓ అధ్యక్షురాలు పద్మ, సెంటర్ ఇంచార్జ్ సుమలత మాట్లా డుతూ. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహన కొన సాగుతుందని అన్నారు. రైతులు పంట పొలాన్ని కోసిన వెంటనే ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం లేకుండా చేసిన అనంతరమే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చిన రైతులకు మాత్రమే ప్రభుత్వ మద్దతు ధర వర్తి స్తుందని సూచించారు.

ఎల్లారెడ్డిపల్లి రైతులు అవకాశాన్ని సభ్యులను చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్, సెంటర్ నిర్వాహకులు కొలనుపాక సంధ్యారాణి, ఎర్ర వేణి స్వరూప, గ్రామస్తులు బేతి సతీష్ యాదవ్, కొంపెల్లి దేవేందర్ రెడ్డి, బైకని చిన్న రాజయ్య, బోయిని సుధాకర్, వీరబోయినసాంబయ్య, గువ్వ వీరస్వామి, వీరబోయిన మధుకర్, మర్రి సాంబయ్య, సోమిడి మొగిలి, బండి శ్రీనివాస్, మెంతుల దేవేందర్,హమాలీలు, రైతులు,గ్రామస్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కజొన్న విత్తనోత్పత్తి చేయదలుచుకున్న రైతులు ఆర్గనైజర్ కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే రైతులు మొక్కజొన్న సాగు చేయాలి

### వెంకటాపురం మండలం వ్యవసాయ అధికారి నవీన్



వెంకటాపురం నూగూరు నవంబర్ 7 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోనీ మొక్కజొన్న విత్తనోత్పత్తి చేయదలుచుకున్న రైతులు ఆర్గనైజర్ కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్న తర్వాతే రైతులు మొక్కజొన్న సాగు చేయాలని వెంకటాపురం మండలం వ్యవసాయ అధికారి నవీన్ శుక్రవారం ఒక ప్రకటనలో రైతులకు తెలియజేయడం జరిగింది . గత సంవత్సరం మొక్కజొన్న విత్తనోత్పత్తి లో తలెత్తిన సమస్యలు అనుభవాల దృష్ట్యా రైతులు మోసపోకుండా ముందస్తుగా అగ్రిమెంట్లు చేసుకున్న తర్వాతే మొక్కజొన్న పంట వేసుకోవాలని సూచించారు. రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి అగ్రిమెంట్ తీసుకోవడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు. రైతులు కంపెనీ లేదా ఆర్గనైజర్ నుండి విత్తనాలు ఎరువులు పురుగు మందులు తీసుకున్నప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని, అగ్రిమెంట్ బిల్లులు వంటకాలు పూర్తయిపోయే వరకు జాగ్రత్తగా భద్రపరు చుకోవాలని, పంట పెట్టుబడి కింద కంపెనీ లేదా ఆర్గనైజర్ ఇచ్చే డబ్బులు కేవలం బ్యాంక్ అకౌంట్ ద్వారానే జమ చేసుకోవాలని నగదు రూపంలో తీసుకోవద్దని రైతులకి తెలియజేయడం జరిగింది. పంట వేసుకున్న తర్వాత కంపెనీ తరపున ఫీల్ ఏజెంట్లు తప్పనిసరిగా పంటని తరచుగా పర్యవేక్షిస్తూ వ్యవసాయ పంటలో వచ్చే ఇబ్బందులని వ్యవసాయ శాఖ ద్వారా నివృత్తి చేసుకొని రైతులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి రైతులు అధిక దిగుబడులు పొందేలా చూడాలి అని అన్నారు. ఆర్గనైజర్లు సైతం రైతులకు అందించే ఎరువులు పురుగుమందులు అన్ని లైసెన్సుడు ఎరువులు పురుగు మందుల దుకాణం నుంచి అందజేయాలని ఆర్గనైజర్లకి వ్యవసాయ అధికారి సూచించారు.కంపెనీ గాని ఆర్గనైజర్లు గాని రైతులకి అగ్రిమెంట్ ఇవ్వకుండా మొక్కజొన్న సాగు చేయించి రైతులకి నష్టం కలిగిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ విషయమై వ్యవసాయ శాఖ నుండి వచ్చే సలహాలు సూచనలని రైతులు ఎప్పటికప్పుడు తప్పక పాటించాలని సూచించారు.

## జిల్లాకు ముగ్గురు కొత్త ఎంపీఓల నియామకం



ములుగు ప్రతినిధి, నవంబర్7, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాకు ముగ్గురు కొత్త మండల ప్రణాళికాధికారులు (ఎంపీఓలు) నియమితులయ్యారు. శుక్రవారం గ్రూప్-2 ద్వారా ఎంపికైన ఏటూరునాగారం మండలానికి పి.వినయ్, ఎస్.ఎస్.తాడ్వాయి మండలానికి జి.మహేందర్, వెంకటాపురం మండలానికి జి.జమ్మిలాల్ నియామకం పొందారు. వీరు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ను ఆయన ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కలను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టి.ఎస్. కొత్తగా విధుల్లో చేరిన ఎంపీఓలను అభినందిస్తూ, ప్రజలకు సేవలందించే క్రమంలో నిబద్ధతతో, సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. గ్రూప్-2 ద్వారా నియామకం పొందడం అభినందనీయమని, విధుల నిర్వహణలో ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా



గీసుగొండ నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొమ్మాల గ్రామంలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన ఏపూరి సుశీల, వీరాటి మోహన్ రెడ్డి,జక్కుల అయిలయ్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు చల్లా వేణుగోపాల్ రెడ్డి,బోడకుంట్ల ప్రకాశ్,జూలూరి వేణు,జూలూరి కేదారి,అంకిత నాగేశ్వర్ రావు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ములుగులో న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సు



ములుగు, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: న్యాయ సేవా దినోత్సవం (లీగల్ సర్వీసెస్ డే)ను పురస్కరించుకొని ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఉచిత, సమర్థవంతమైన న్యాయ సహాయం అందించేందుకు 1987లో లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. ప్రజల్లో చట్టపరమైన హక్కులు, న్యాయ సేవలపై అవగాహన కల్పించడమే ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమని వివరించారు. అలాగే డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఉచిత న్యాయ సహాయం కావాలనుకునేవారు టోల్ఫ్రీ నంబర్ 15100కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ కంట్రోలర్ కె. సురేందర్తో పాటు న్యాయవాదులు, ప్రయాణికులు, ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో 'వందేమాతరం' గేయాలాపన

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన





చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్,అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్, బె న్ష లోమ్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సమ్మక్క-సారలమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు ప్రతినిధి, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క-సారలమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులను మాస్టర్ ప్లాన్ ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాడ్వాయి మండలంలోని దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రతి పనికి సంబంధించిన వివరాలను సేకరించిన కలెక్టర్, ఇంజనీర్ అధికారులు, కాంట్రాక్టర్లను ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో అడిగి తెలుసుకున్నారు. ప్రాకార మండపం, గద్దెల ఆవరణ తదితర నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలన్నారు. దేవాలయానికి చేరుకున్న రాతి కట్టడాల కు సంబంధించిన రాళ్లను పరిశీలించి, పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓ వీరస్వామి, ఐటిడిఏ ఏపీఓ వసంతరావు, ఆర్అండ్బీ, పీఆర్, ఆర్డబ్ల్యూఎస్, గిరిజన సంక్షేమ ఇంజి నీరింగ్ శాఖల అధికారులు, ఇతర విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం త్వరగా అందించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ,నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య: భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం త్వరగా అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.వరంగల్ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఏర్పాటు చేయనున్న 163 జి నేషనల్ గ్రీన్ ఫీల్ హైవే లో భూములు కోల్పోయిన గీసుగొండ మండలం ఉకల్ , బొడ్డు చింతలపల్లి గ్రామాల రైతుల తో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్వో విజయలక్ష్మిలతో కలసి భూ నిర్వాసితులతో ఆర్బిట్రేషన్ నిర్వహించారు. ఆర్బిట్రేషన్ లో భూమి కోల్పోయిన ఉకల్ గ్రామ రైతులు 7 గురు, బొడ్డు చింతలపల్లి లో 13 మంది రైతులతో ఆర్బిట్రేషన్ నివహించగా, వారికి నష్టపరిహారం త్వరగా అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆర్బిట్రేషన్కు వరంగల్ ఆర్డీవో సుమ, గీసుకొండ తహసిల్దార్ రియాజుద్దీన్, నేషనల్ హైవే బ్రిడ్జ్ ఇంజనీర్ ఈశ్వర్ కుమార్, ఉకల్ బొడ్డు చింతలపల్లి రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్య శారద

## వైద్యుల సమయపాలనపై ఆగ్రహం

వర్ధన్నపేట నవంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సత్య శారదా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు పరిశీలిం చారు. సమయ పాలన పాటించని పలువురు డాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి వైద్యులకు తగు సూచనలు చేశారు. సుమారు గంటకు పైగా ఆసుపత్రిని సందర్శించి రోగులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా సూపరింటెండెంట్ కు పలుసూచనలు చేశారు.



రోగులకు సంబంధించి అవసరాల నిమిత్తం ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరసింహ స్వామి, డిసిహెచ్ డాక్టర్ రాం మూర్తి, తహసీల్దార్ విజయ్ సాగర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇళ్లంద ఎఎంసిని సందర్శించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఇళ్లంద వ్యవసాయ మార్కెట్ యార్డ్ను సందర్శించి, ప్యాడీ డ్రైయర్ ద్వారా ధాన్యం ఆరబెట్టే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మార్కెట్ యార్డ్ అధికారులతో, రైతులతో మాట్లాడి ప్యాడీ డ్రైయర్ పనితీరు, ధాన్యం తేమ శాతం తగ్గించడం ద్వారా నాణ్యతను ఎలా మెరుగుపరుస్తారనే అంశాలను తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ, ప్యాడీ డ్రైయర్ వినియోగం ద్వారా ధాన్యం ఎండక సమస్యలు తగ్గి, నాణ్యమైన ధాన్యం మార్కెట్కు చేరి రైతులకు మంచి ధర లభిస్తుందని పేర్కొన్నారు. రైతుల ఆదాయం పెరగడం, సమయానుసారం ధాన్యం ఆరబెట్టడం, నష్టాలను తగ్గించడం వంటి లక్ష్యాలతో ఆధునిక సాంకేతిక పద్ధతులను మరింత ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల ధాన్యం తక్షణమే కొలిచేలా, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ సదుపాయం, బరువులు కొలిచే యంత్రాలు వంటి మౌలిక వసతులు



సమృద్ధిగా ఉండేలా చూడాలని చెప్పారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చే సమయంలో తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించాల న్నారు. ధాన్యం యార్డు లో నిల్వ ఉండకుండా ఎప్ప టికపుడు తరలించాలని అన్నారు.వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్ధన్నపేట మండల కేంద్రంలో దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని పూర్తిగా పారదర్శకంగా నమోదు చేయలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకడు వెంకటయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఎం సివిల్ సప్లైస్ సంధ్యారాణి, డి సి ఎస్ ఓ కిష్టయ్య, తహసీల్దార్ విజయ్ సాగర్ వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# కొండెక్కిన కొబ్బరికాయ

## భక్తుల జేబుకు చిల్లులు



వెంకటాపురం నూగూరు నవంబర్ 7 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కొబ్బరికాయ ధరలు కొండెక్కి కూర్చున్నాయి. దేవాలయాలకు వెళ్లాలన్నా, ఇంట్లో దేవుడికి నమస్కరించుకోవాలన్నా కొబ్బరికాయ కొట్టడం ఖచ్చితమని తెలిసిందే. పూజా కార్యక్రమాలకు ఏది ఉన్నా లేకున్నా కొబ్బరికాయ మాత్రం కచ్చితంగా ఉండి తీరాల్సిందే. ఇక భక్తుల సెంటిమెంట్ను ఆసరాగా చేసుకుని కొబ్బరికాయ దుకాణదారులు విపరీతమైన రేట్లు పెంచేసి కొబ్బరికాయలను విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఏ కిరాణ దుకాణంలో చూసినా కొబ్బరికాయలు 40 నుండి 50 రూపాయల వరకు విక్రయిస్తున్నారు.కార్తీక పౌర్ణమిని దృష్టిలో పెట్టుకుని హోల్ సేల్ దుకాణదారులు కొబ్బరికాయ ధరలు అమాంతం పెంచడంతో వాటిని కొన్న భక్తులకు జేబుకు చిల్లులు పడ్డాయి. కొబ్బరికాయలు కొన్న భక్తులు అంత ధరకు ఎందుకు విక్రయిస్తున్నారని దుకాణదారులను ప్రశ్నిస్తే మాకు హోల్సేల్లో అమ్మేవారు అధిక రేట్లకు ఇస్తున్నారని సమాధానం చెబుతున్నారు. ఇది కూడా వాస్తవమే.ఎందుకంటే హోల్ సేల్లో తక్కువ ధరకు లభిస్తే కిరాణా దుకాణాల్లో కూడా తక్కువ ధరకే ప్రజలకు అమ్మడం జరుగుతుంది.



**కేవలం 28 రూపాయలకే.**

ఈ మధ్యకాలంలో వెంకటాపురం మండలంలోని కొబ్బరికాయల హోల్సేల్ దుకాణంలో ఒక కొబ్బరికాయ 35 నుండి 40 రూ పాయల వరకు విక్రయిస్తున్నారు. మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కిరాణా దుకాణదారులు అక్కడినుండి కొబ్బరికాయలు తీసుకు వచ్చి 40 నుండి 50 రూపాయల వరకు విక్రయిస్తున్నారు. ఇవే కొబ్బరికాయలు తూప్రాన్ పట్టణంలోని హోల్సేల్ దుకాణంలో కేవలం 28 రూపాయలకే లభించడం జరుగుతుంది. కానీ వెంకటాపురంలో మాత్రం అమాంతం ధరలు పెంచేసి భక్తులను, ప్రజలను నిలువునా ముంచుతు న్నారు.ఈ విషయంపై వెంకటాపురంలోహోల్ సేల్ దుకాణదారుడిని అడగగా. కొబ్బరి కాయలలో తేడాలు ఉంటాయని అడ్డగోలు సమాధానం చెబుతున్నాడు. ఇదే ప్రశ్న నెల రోజుల క్రితం అడగగా వర్షాల కారణంగా కొబ్బరికాయల రేట్లు పెరిగాయని సమాధానం ఇచ్చాడు. దేవునిపై ఉన్న సెంటిమెంట్తో ప్రజలు ఎలాగైనా, ఎంతైనా డబ్బులు పెట్టి కొబ్బరికాయలు కొంటారని వ్యాపా రస్తులు నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇక ప్రధాన ఆలయాల వద్దకు వెళ్లినప్పుడు కొబ్బరికాయలు కొందామంటే చుక్కలు కనబడుతున్నాయి. కిరాణం, హోటల్, మద్యం లాంటివే కాకుండా సంబంధిత అధికారులు ఇలాంటి దుకాణాలపైన కూడా నిఘా పెట్టి ప్రజలను మోసాల బారి నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.







# కాంగ్రెస్ తోనే గ్రామాలకు మహర్దశ

**పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి**

**రూ.33 లక్షల 59వేలతో సీసీ రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**

గీసుగొండ నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బొడ్డు చింతలపల్లి,చంద్రయ్య పల్లి,అనంతరం, కొమ్మల,విశ్వనాధపురం గ్రామాలలో సి ఆర్ ఆర్,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలలో చేపట్టనున్న రూ.33 లక్షల 59వేలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహర్దశను చేరు కుంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టు బడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు





తెలిపారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని,ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నామన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా,సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ,వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని తెలిపారు.అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## తాడిచెర్ల ఓసీని తనిఖీ చేసిన స్టార్ట్ రేటింగ్ అధికారులు

మల్హర్, నవంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల ఏఎమ్మార్ కంపెనీ ఉపరితల బొగ్గు గనిలో స్టార్ రేటింగ్ 2024-25 కు గాను శుక్రవారం బొగ్గు నియంత్రణ అధికారులచే స్టార్ రేటింగ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రాజేంద్ర చోలే ఓఎస్డీ నాగపూర్, ఎస్ మధుసూదన్ జీఎం సేఫ్టీ సింగరేణి, పి. శ్రీధర్ ప్రొఫెసర్ నీట్ వరంగల్, ఎ. క్రిష్ణ మోహన్ ఓఎస్డీ సిసిఓ కొత్తగూడెం, పి. మోహన్ రావు జీఎం మైన్స్, టిజి జెన్కో పాల్గొన్నారు. స్టార్ రేటింగ్ కు సంబంధించిన అన్ని రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే బొగ్గు గని పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్ -01 వైస్ ప్రెసిడెంట్ ఎ. ప్రభాకర్ రెడ్డి, కె ఎస్ ఎన్ మూర్తి , గని మేనేజర్ జి శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కె సురేష్ బాబు, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



చిట్యాల, నవంబర్ 7 మేజర్ న్యూస్: అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను శుక్రవారం మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించారు. మండలంలోని అందుకుతండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన బొమ్మ జగదీష్, దామరశెట్టి సురేష్, దూత్ పల్లి గ్రామంలో శుక్రవారం మృతి చెందిన వేల్పుల సమ్మయ్య పార్థివ దేహానికి నివాళుల ర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజగోపాల్ రావు, మాజీ సర్పంచులు లక్కాకుల నారా యణ, పులి వెంకటేష్ గౌడ్, లావుడ్య రాజు నాయక్, అందుకుతండ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి తిరుపతి, పల్లె శశిధర్ రెడ్డి, లావుడ్య రాకేష్, పుల్లాల వెంకన్న, నేరెళ్ల సతీష్, అన్నావేన నరోత్తం తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కుంజా సూర్య



ములుగు రూరల్, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య : ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి అడవిపంది దాడికి గురై ఆకస్మికంగా మరణించగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట గ్రామంలోని సీనియర్ నాయకులు చిట్టి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఎదర ఇన్నారెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, జిల్లా యూత్ కార్యదర్శి నేపాల్ రావు, మండల యూత్ ఉపాధ్యక్షులు కాసర్ల రాజేందర్, జిల్లా యూత్ నాయకులు అప్పిడి మహిపాల్ రెడ్డి, కన్నం మహేందర్, మేకల రాజేష్, నరేష్, ఖమ్మం వెంకటస్వామి, వంశీదర్ రెడ్డి, ఎస్. అక్షిత్ రెడ్డి, బి. సుకేష్ రెడ్డి, సంతోష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## కాసుల కక్కుర్తి.!?


### సిబ్బంది వేతనాల, బిల్లు మంజూరిలో చేతివాటం

### ముగ్గురు నుండి రూ.2 లక్షలు దండుకున్న వైనం

### కాటారంలోని ఓ శాఖలో అవినీతి అధికారి వసూళ్లు

కాటారం, నవంబర్ 07, మేజర్ సూర్య న్యూస్: మండలానికి ప్రధానమైన శాఖల్లో రెండోశాఖ పేరున్న కార్యాలయం అది. ఆ కార్యాలయం లో పని చేస్తున్న సిబ్బంది ముగ్గరికి వివిధ కారణాలతో వేతనాలు, బిల్లులు నిలిచిపోయాయి. ఆ నిధుల మంజూరుకి ఆ అధికారి సంతకు అనివార్యమైంది. ఇంకేముంది తన సంతకానికి ఖరీదు ఖరారు చేశాడు. వచ్చే వేతనంలో వాటా ఇస్తే తాను సంతకం చేస్తానని హుకుం జారీ చేశాడు. ప్రశ్నించలేక, బయటకు చెప్పుకోలేక మదన పడిన ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఆ అధికారికి అనుకున్నంత మ ఎట్టజెప్పిన వైనం ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. కాటారం మండల కేంద్రంలోని ఓ శాఖలో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ తో పాటు మరో ఇద్దరు కింది స్థాయి సిబ్బంది వేతనాలు, ఇతర బిల్లులు అందరికి కలిపి సుమారు ఆరు లక్షల మేరా రావాల్సి ఉంది. ఆ వేతనాలు, బిల్లు మంజూరుకి పెద్దదిక్కుగా ఉన్న అధికారి సుమారు రూ. రెండు లక్షల మేరా దండుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సదరు అధికారి విధుల్లో చేరిన నాటి నుండి భారీగా చేతివాటం ప్రదర్శిస్తుంటాడనే విమర్శలు సైతం మెండుగా ఉన్నాయి. సదరు అధికారిపై విచారణ జరిపితే మరిన్ని నిజాలు బయటకు వచ్చే ఆసాకరమున్నట్లు చర్చ జరుగుతోంది. జిల్లా స్థాయి అధికారులు దృష్టి సారించి సదరు అధికారి వసూళ్ల పర్వానికి అడ్డుకట్ట వేయాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది

### ఘనంగా వందేమాతరం గీతం 150 ఏళ్ల వేడుకలు



వరంగల్ నవంబర్ 07 మేజెవ్నేవ (సూర్య)వందేమాతరం గేయ రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి మాట్లాడుతూ 1875 నవంబర్ 7న బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి పునాది వేసిందని,దేశ ప్రజలలో దేశభక్తి స్ఫూర్తి నింపిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రఫీక్, సత్యనారాయణ, తస్లీమ్ ఆరా,హాజీ, ఇందిరా, వెంకన్న, రమేష్, జాటోతు లకుపతి, ఊహ, ఫర్జానా, నరసయ్య,చందన,భరత్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అందని ఆయూష్ వైద్యం




### తాడిచెర్ల ఆరోగ్య కేంద్రంలో

### ఏడాదిగా నిలిచిన ఆయూష్ సేవలు

### డిప్యుటేషన్ పై వెళ్లిన ఆయూష్ వైద్యుడు

### ఇబ్బందులు పడుతున్న రోగులు

మల్హర్, నవంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, యోగా వంటి ప్రాచీన వైద్యం ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆయుష్ ఆసుపత్రులను ఏర్పాటు చేసింది. కాగా ఎంతో ప్రాచుర్యం ఉన్న ఈ వైద్య సేవలు రోగులకు అందడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే శాపంగ, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఆయుష్ ఆస్పత్రులకు ఆదరణ కరువైంది. ఫలితంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతోంది. మండల కేంద్రమైన తాడిచర్ల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ ఆరోగ్య మందిర్ సైతం ఉందనే విషయం చాలా మందికి తెలియదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ పనిచేసే వైద్యుడు పైరవీలతో డిప్యూటేషన్ పై వెళ్లడంతో ,ఇక్కడ ఆయూష్ సేవలు అందుతున్నాయా లేవా అని కనీసం ఆయూష్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ సైతం చేయక పోవడం పట్ల పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ పని చేసే ఆయూష్ వైద్యుడు పైరవీలతో డిప్యూటేషన్ కు వెళ్లాడా.. లేక ఉన్నతాధికారులే కావాలని డిప్యూటేషన్ చేశార అన్నది అంతుచిక్కని రహస్యంగా మారింది. ఆయూష్ వైద్యున్ని డిప్యూటేషన్ చేయడంతో కేవలం ఆయూష్ ఫార్మసిస్టు మాత్రమే విధులకు హాజరవుతున్నారు. మండలంలోని పలువురు రోగులు ఆయుర్వేద మందుల పై మక్కువ తో ఆస్పత్రికి వస్తే వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో వెనుదిరుగుతుండగా, అర కొరగ ఉన్న మందులను ఫార్మసిస్టు మాత్రమే పలువురికి అందజేస్తున్నారు. ఆయుర్వేదిక్ వైద్యంతో ప్రజలకు సైడైఫెక్టు రావని పలువురు వైద్య నిపుణులు చెబుతుండడంతో ఇటీవల ఆయుష్ ఆస్పత్రి వైపు మల్లుతున్న రోగులకు వైద్య సేవలు అందకుండా పోతున్నాయి.

**ఏడాదిగా అందుబాటులో లేని వైద్యుడు**

తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఆయుష్ విభాగంలోని




ఆయుర్వేదిక్ డిస్పెన్సరీలో ఏడాదికి పైగా సేవలు నిలిచిపోయాయి. ఇక్కడ పనిచేసే సీనియర్ ఆయూష్ మెడికల్ ఆఫీసర్ డిప్యూటేషన్ పై వెళ్లడంతో కేవలం ఫార్మసిస్టు మాత్రమే విధులకు హాజరు అవుతున్న పరిస్థితి నెలకొంది, పలువురు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న రోగులు ఆయూష్ ఆయుర్వేద వైద్యం పై పిహెచ్ సి కి రాగా ఏడాది నుండి ఆయూష్ డాక్టర్ రావడం లేదు అని చేపుతుండడంతో ఆయుర్వేద వైద్యం కోసం వచ్చిన వారు చేసేది లేక వెనుదిరుగుతున్నారు. ప్రత్యమ్నాయంగా వైద్యుడిని అందుబాటులో ఉంచాల్సి ఉండగా, ఆ శాఖాధికారులు ఏడాదిగా ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో ఆయూష్ తాడిచర్ల ఆయూష్ వైద్య డిస్పెన్సరీ అలంకారప్రాయంగా మిగిలింది. ఇప్పటికైనా ఆయూష్ ఉన్నతాధికారులు స్పందించి వైద్యులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.తాడిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఆయూష్ డిస్పెన్సరీలో పని చేసే సీనియర్ వైద్యుడు గత కొన్ని నెలలుగా డిప్యుటేషన్ పై వెళ్లింది నిజమే త్వరలోనే తాడిచెర్ల ఆరోగ్య కేంద్రంలోని ఆయుష్ డిస్పెన్సరికి మరో వైద్యధికారి నియామకానికి చర్యలు తీసుకుంటాం. డాక్టర్. ప్రమీల దేవి వరంగల్ ఆయూష్ రీజనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అధికారి.

## బుగులోని జాతరలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండా ఆవిష్కరణ



రేగొండ, నవంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో జరుగుతున్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామివారి జాతరలో సింగరేణి భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులు భక్తులకు తమ సేవలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శుక్రవారం భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే సందర్భంగా జాతర ప్రాంగణంలోని స్థంభం చెట్టు వద్ద భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి డిప్యూటీ పర్సనల్ మేనేజర్ కె.క్రాంతి కుమార్ హాజరయ్యారు. సీనియర్ పర్సనల్ ఆఫీసర్ పి. శ్రావణ్ కుమార్ జెండాను ఆవిష్కరించగా, సిబ్బంది జెండాకు సెల్యూట్ చేసి స్కౌట్స్ అండ్ గైడ్స్ గీతాన్ని ఆలపించారు. ఈ వేడుకలో ఘనపూర్ సీఐ కరుణాకర్ రావు, రేగొండ ఎస్సై కె. రాజేష్, జాతర ఈవో బిల్లా శ్రీనివాస్, జాతర చైర్మన్ గంగుల రమణా రెడ్డి, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ భూపాలపల్లి ఏరియా ఇన్చార్జ్ డి. సంజీవరావు, సింగరేణి నాయకులు వి. శ్రీనివాసరావు, కే. రాజమొగిలి, రేణుక, టి. స్వామి, ఎస్. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గంగదేవి పల్లిని సందర్శించిన నేపాల్ బృందం




**గ్రామ అభివృద్ధిపై అధ్యయనం**

**గ్రామ అభివృద్ధిని వివరించిన డిటియం మేనేజర్ కుసం రాజమౌళి**

**150 ఏళ్ల వందేమాతరం వేడుకల్లో**

**పాల్గొని గీతాన్ని ఆలపించిన నేపాల్ దేశస్థులు**

గీసుగొండ నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి గ్రామంలో జరిగిన అభివృద్ధిని తెలుసుకునేందుకునేపాల్ దేశంలోని 15 స్వచ్ఛంద సంస్థలకు చెందిన 17 మందితో కూడిన బృందం జానక్ కర్కి ఆధ్వర్యంలో బాలవికాసం ట్రస్టు ఆధ్వర్యంలో గంగదేవిపల్లిని సందర్శించారు.కాగా 150 ఏళ్ల పూర్తయిన సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వందేమాతరం గీతాన్ని విద్యార్థులతో కలిసి ఆలపించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ఇక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూసం రాజమౌళిని అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నేపాల్ దేశానికి చెందిన త్రిబేని కుమార్ యాదవ్,జనక్ కర్కి,రుక్మణి కర్కి,అర్చన చౌదరి,గణేష్ బహదూర్ ఠాకూరి,విష్ణు ప్రసాద్ కున్వర్, ఉమేష్ న్యూపానే,బినోద్ కుమార్ బిషుంకే,హరి నారాయణ్ ప్రసాద్ షా,సంజయ్ కుష్వాహ షాహి,శత్రుఘ్న సింగ్,దివాకర్ ఝా,రౌనక్ రాజ్ సర్రాఫ్ సనో,శ్యామ్ సుందర్ సింగ్,చందనీ షా,శ్యామ్ కుమారి సాహ్,సిర్జానా బస్నెట్ ఉన్నారు.వారి వెంట జిల్లా శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి, బాలవికాసం ట్రస్టు ప్రతినిధి సింగారెడ్డి సునీత తదితరులు,గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఆందోళనలో సింగరేణి కార్మికులు

**గైర్హాజరు పేరుతో కార్మికులను తొలగించేందుకు యాజమాన్యం కుట్ర**

**కార్మిక వర్గం కన్నెర్ర చేయకముందే కుట్రపూరిత సర్కులర్ లు**

**ఉపసంహరించుకోవాలి**

**టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ కాగితపూ సురేష్**





భూపాలపల్లి టౌన్ నవంబర్ 07 మేజర్ న్యూస్:గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యంతో యాజమాన్యం కుట్రపూరితంగా కార్మిక వర్గం పై గైర్హాజర్ పేరుతో కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురిచేసే సర్క్యులర్ వెంటనే యాజమాన్యం ఉపసంహరించుకోవాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఫిట్ సెక్రెటరీ ఇన్చార్జి కాగితపు సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ... సింగరేణిలో కార్మిక వర్గం ఆందోళనకు గురవుతుందని గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు వైఫల్యంతో యాజమాన్యం గైర్హాజర్ సర్క్యులర్ లను తెచ్చి వార్షిక మాస్టర్లు లీవులు జీతం లీవులు పొగా మిగతా రోజుల్లో కార్మికులు సంస్థను కాపాడేందుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టి చెమటోడ్చి ఉత్పత్తి సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. అలాంటి సింగరేణి కార్మికులపై గని లోపల విధులు నిర్వహించే కార్మికులు నెలలో కనీసం 19 మాస్టర్లు చేయాలని గని ఉపరితలంపై పనిచేసే కార్మికులు కనీసం 20 రోజులు విధులకు హాజరుకావాలని లేని పక్షంలో క్రమశిక్షణ చర్యలు చేపట్టే విధంగా సర్కులర్ యాజమాన్యం విడుదల చేసిందని, దీనిపై కార్మిక వర్గం తీవ్ర ఆందోళనకు గురవుతుందని పేర్కొన్నారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యంతోనే కార్మికుల మెడపై కత్తి పెట్టి విధులు నిర్వహించే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తోందని ఆరోపించారు. అవగాహన లేని అధికారులు కార్మికులకు సర్కులర్ వివరాలపై అవగాహన కల్పించకుండా నెల హాజరు శాతం విధులకు హాజరు కాలేదని కుటుంబ సభ్యులతో కలిసి కౌన్సిలింగ్ హాజరు కావాలని కార్మిక కుటుంబాలను ఇబ్బంది పెడుతున్నారని అధికారుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులకు మెడికల్ బోర్డు నిర్వహించకుండా ఉద్యోగ నియామకాలు రాకుండా కార్మిక వర్గం తీవ్ర ఆందోళనకు గురవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని ప్రభుత్వం కుట్రలు చేస్తుందా అనే విధంగా విఆర్ఎస్ లేదా సి ఆర్ ఎస్ (కంపల్సరీ రిటైర్మెంట్ స్కీమ్) తీసుకువచ్చే కుట్రలు యాజమాన్యం, ప్రభుత్వం చేస్తుందని కార్మిక వర్గం కన్నెర్ర చేయకముందే యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. కార్మిక వర్గం అంతా కలిసి ఐక్యతగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు.

## కూచిపూడి లో అడిచర్ల అద్భుత ప్రతిభ


**మందమర్రిలో నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతి**

**అడిచెర్ల శ్రీనివాస్ కు పలువురి అభినందనలు**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 07 మేజర్ న్యూస్: మందమరిలో నిర్వహించిన కూచిపూడి నృత్య పోటీల్లో భూపాలపల్లికి చెందిన ఆడిచర్ల శ్రీనివాస్ అద్భుత ప్రతిభ కనబరిచారు.

మందమర్రిలో కంపెనీ స్థాయి కల్చరల్ పోటీలు ఈనెల 4,5 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో ఆయన



పాల్గొన్నారు ఈ పోటీల్లో భూపాల పెల్లి ఏరియా నుండి అడిచర్ల శ్రీనివాస్ కూచిపూడి నృత్యంలో ప్రథమ బహుమతి పొందాడు. వచ్చేనెల డిసెంబర్ నాగపూర్ లో 10 ,11, 12 తేదీలలో కోల్ ఇండియా స్థాయి కల్చరల్ పోటీలకు ఎంపికయ్యారు. అడిచర్ల శ్రీనివాస్ గతంలో అనేకసార్లు కోల్ ఇండియా స్థాయిలో గోల్ మెడల్స్ సాధించాడు ఇప్పటివరకు కోల్ ఇండియా స్థాయిలో జానపద నృత్యంలో నాలుగు గోల్ మెడల్స్ రెండు సిల్వర్ మెడల్ ఒకటి బ్రాంచ్ మెడల్ సాధించగా. కూచిపూడి నృత్యంలో గోల్ మెడలు సాధించడం జరిగింది ఫ్లూట్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. ప్రథమ బహుమతి పొందిన శ్రీనివాస్ ను పలువురు అభినందించారు.

## డేంజర్ జోన్ గృహాలను సేకరించాలి

**డిప్యూటీ సీఎం కు విన్నవించిన దండు రమేష్**



మల్హార్, నవంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని టిజి జెన్కో ఓసిపి కి 500 మిట్లర్ల డేంజర్ జోన్లో ఉన్న నివాస గృహాలను సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క్ మల్లు ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా డేంజర్ జోన్లో నివాసం ఉంటున్న ప్రజలు పడుతున్న కష్టాలు, కూలడానికి సిద్ధంగా ఉన్న వారి నివాస గృహాల ఫోటోలు, వివరాలు నివేదిక రూపంలో డిప్యూటీ సీఎం కు అందజేశారు. ఇండ్ల సేకరణకు సానుకులంగా స్పందించినట్లుగా దండు రమేష్ తెలిపారు.


## కాళీ అన్న కానుక

## అందచేసిన బీజేపీ నాయకులు



గీసుగొండ నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)శాయంపేట హావేలి గ్రామంలోని పురాతనమైన కాకతీయుల కాలంనాటి శ్రీ ఆది మహాలక్ష్మి సమేత పాంచాల రాయస్వామి ఆలయంలో సంగెం మండలం మొండ్రాయి గ్రామనికి చెందిన అనుముల నాగరాజు-చామంతిల దంపతులకు బీజేపీ రాష్ట్ర నాయకులు డా కాళీ ప్రసాద్ రావ్ ఆదేశాల మేరకు నూతన జంటకు బీజేపీ నాయకులు కాళీ అన్నా కానుక అందచేశారు. కార్యక్రమంలో గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్, శాయంపేట హావేలి తాజా మాజీ సర్పంచ్ రాజబోయిన రజిత భిక్షపతి యాదవ్, సంగెం మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి,15 డివిజన్ అధ్యక్షుడు ల్యాదేళ్ల ప్రభాకర్,15 డివిజన్ ప్రధాన కార్యదర్శి రంజిత్,జక్క చేరాలు,వెంకన్నా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయం



కన్నాయిగూడెం, నవంబర్ 07(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల వ్యాప్తంగా శనివారం రోజున విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కన్నాయి గూడెం అసిస్టెంట్ ఇంజనీర్ స్వామి తెలిపారు. ఏటూరునాగారం నుండి ఏటూరు వరకు కొత్త 11కేవీ లైన్ పనుల కోసం శనివారం ఉదయం 10:30నిముషాల నుంచి మధ్యాహ్నం 1:30నిముషాల వరకు మరియు భోజన విరామం అనంతరం 2:30నిముషాల నుంచి సాయంత్రం 4:30నిముషాల వరకు ఏటూరు, కన్నాయిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. మండలంలోని రైతులు తమ వ్యవసాయ పనులకు తాము సూచించిన సమయాల్లో త్రాగు నీరు అందుబాటులో ఉంచుకొని విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని ఏఈ స్వామి పత్రికా ప్రకటన రూపంలో తెలియపరిచారు.

# ముదిరాజులు ఆర్థికంగా ఎదగాలి

**తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి**

**ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి**

**నియోజకవర్గంలో చేప పిల్లల పంపిణీ చేపడుతాం**

**అభివృద్ధి చేసే వారికి ప్రజల మద్దతు ఉండాలి**

**మాజీ ఉపముఖ్య మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) నవంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య): కుంగిపోయియిన రోడ్డు మరమ్మత్తులను తక్షణమే చేపట్టాలని మాజీ ఉపముఖ్య మంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చిల్పూర్ మండలం కొమ్ముగుట్ట నుండి లింగంపల్లి వైపు వెళ్లే దారిలో రోడ్డు కుంగిన ప్రాంతాన్ని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం సందర్శించి, పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకుని, తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.ఎత్తిపోతల పనుల పరిశీలన అనంతరం గండి రామారం పంపు హౌస్ ఎత్తిపోతల పనులనుఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న ఇంజనీర్లు, అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని సూచించారు. రైతుల సాగుకు నీటిని అందించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూఈ ఎత్తిపోతల పథకం ద్వారా వేల ఎకరాల భూమికి నీటి సదుపాయం లభించబోతోందన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టును సమయానికి పూర్తి చేసి వ్యవసాయ రంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు.మల్లన్నగండి రిజర్వాయర్లో చేప పిల్లలను విడుదల రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో వందశాతం సబ్సిడీతో చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో భాగంగా చిల్పూర్ మండలం, మల్లన్నగండి రిజర్వాయర్లో ఎమ్మెల్యే చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, ముదిరాజ్ సమాజాన్ని ఆర్థికంగా బలపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అందుకే రిజర్వాయర్లలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. రాజకీయాలు పక్కనబెట్టి అందరూ ఏకతాటిపై ఉండి ఉపాధిని సృష్టించుకోవాలి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మత్స్య సంపదలో ముందంజలో ఉందని, 320 చెరువులు, 7 రిజర్వాయర్లు ఈ ప్రాంతంలో ఉన్నాయని తెలిపారు. మత్స్యకారులందరికీ అందుబాటులో ఉన్న రిజర్వాయర్లలో చేప పిల్లల పెంపకాన్ని విస్తృతంగా చేపడతామని స్పష్టం చేశారు. గండిరామారం రిజర్వాయర్తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి తాను భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 1.60 కోట్ల వ్యయంతో గండిరామారం రిజర్వాయర్ నిర్మాణంచేయడం జరిగిందన్నారు. ఈ రిజర్వాయర్ కింద రైతులు ఇప్పుడు రెండు పంటలు పండించి ఆర్థికంగా బలపడుతున్నారని పేర్కొన్నారు అలాగే మల్లన్నగండి రిజర్వాయర్కు వచ్చే రెండు వైపులా 32.60 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నానన్నారు. మాటలు చెప్పేవారికి కాదు, అభివృద్ధి చేసి చూపించే నాయకత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు ,మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్, మత్స్య శాఖ సొసైటీ కి జిల్లా చీఫ్ ప్రమోటర్ నీలరాజు,డీఎఫ్ వో రాణా ప్రతాప్,మత్స్య కార్మిక సొసైటీ అధ్యక్షుడు రాజు నాయకులు ఏడవెల్లి మల్లారెడ్డి,బొమ్మిశెట్టి బాలరాజు,పోలేపెల్లి రంజిత్ రెడ్డి,రాపోలు మధుసూదన్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ రంగురమేష్ తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి: ఎంఈఓ శ్రీదేవి

**మండల స్థాయి వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు**




కాటారం, నవంబర్ 07, మేజర్ సూర్య న్యూస్: విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలని కాటారం ఎంఈఓ శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్, టి సాట్ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం కలిగిన విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారిలో నైపుణ్యాలు, సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. పోటీల అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు బొల్లం సతీష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సామూహికంగా వందేమాతరం గీతాలాపన

నెల్లికుదురు నవంబర్ 7 మేజర్ న్యూస్(సూర్య)



మహాకవిశ్రీబంకించంద్రచటర్జీరచించినవందేమాతరం జాతీయ గీతాన్నిరచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్నిరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకుశుక్రవారంమండలంలోనిఅన్ని ప్రభుత్వ అధికారులు,అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు సామూహికంగాగౌరవంగా ఘనంగా పురస్కరించారు. అనంతరంఎస్సై రమేష్ బాబు,పంచాయతీ కార్యదర్శి వేద రాజేష్,ప్రభుత్వ జూనియర్ కళాశాలప్రిన్సిపాల్, ఆదర్శ పాఠశాలలో, ప్రగతిపబ్లిక్ స్కూల్లో,జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు వందేమాతరంగీతాన్నిఆలపించారు. వారు మాట్లాడుతూ1875 నవంబర్7నబంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం స్వాతంత్ర్యఉద్యమానికి పునాదివేసిందని,దేశ ప్రజలలో దేశభక్తిని స్ఫూర్తిని నిలిపిందని అన్నారు.ఈ కార్యక్రమంలోవివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పోలీసుబృందం అధికారులు తదితరులుపాల్గొన్నారు.



# జంగా రాఘవరెడ్డి పిలుపుమేరకు జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం చేసిన వస్తువుల శంకర్



కాజీపేట నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)

హన్మకొండ జిల్లా కాజీపేట మండలం వర్ధన్నపేట నియోజకవర్గం మడికొండ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంటెస్ట్ కార్పోరేటర్ అభ్యర్థి బస్కుల శంకర్ వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర నూనె మరియు విత్తనాల కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పిలుపుమేరకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో కాజీపేట మండల పార్టీ అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ వాస్కుల శంకర్, 46వ డివిజన్ అధ్యక్షులు నాగరాజ్, 44వ డివిజన్ అధ్యక్షులు రాజారపు స్వామి, మాజీ ఎంపీపీ బిల్ల రవీందర్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, 64వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ బైరి లింగమూర్తి, సీనియర్ నాయకులు కాగిత శ్రీనివాస్, చీమల రాజ్కుమార్, ఇందిరమ్మ కమిటీ నెంబర్ రాజారాపు కిరణ్, నాగపూర్ శ్రీకాంత్, వర్దన్నపేట యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ వల్లాల దయాకర్, తీగల ప్రభాకర్, మాదాసి సునీల్, జక్కుల నవీన్, అజయ్, పల్లా అనిల్, జక్కుల అరవింద్ తదితరులు ఈ ప్రచారకార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన నాగపురి కిరణ్ కుమార్



బచ్చన్నపేట నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య )

బచ్చన్నపేట మండల కేంద్ర నిరుపేద దళిత కుటుంబానికి చెందిన రాగిశెట్టి కిషన్ కు , అనారోగ్యంతో వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి 60,000 రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి మంజూరైన చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సిఎంర్ఫ్ చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి అలాగే మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, జనగామ జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జయా మల్లేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంఘం అధ్యక్షులు ఎద్దునూర్ రవీందర్ ,బచ్చన్నపేట మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, జనగామ జిల్లా మాజీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్రా హనుమంత రెడ్డి, యూత్ నాయకులు బాల్నే నరేష్,లింగాల రాజేందర్ రెడ్డి, లింగాల వెంకట్ రెడ్డి, ఉదయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు..

కేసముద్రం,నవంబర్ 7:



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ కు చెందిన వంగాల సునీత,కొమ్మాల్ రెడ్డి దంపతుల కుమారుడు సచిన్ రెడ్డి వివాహము వధువు శ్వేతా రెడ్డి తో న్యూ రాయల్ కన్వెన్షన్, సుబేదారి హన్మకొండలో జరుగగా ఈ వివాహ మహెూత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరుల దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కొండ్రేడ్డి మధు, ఎదళ్ళ కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కంది సుధాకర్ రెడ్డి,బానోత్ శ్రీను, చిలువేరు సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కు వినతిపత్రం అందజేత..

కేసముద్రం,నవంబర్ 7:

బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బీసీలకు 42 శాతం విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థలు రిజర్వేషన్ బిల్లులు 9వ, షెడ్యూల్ చేర్పు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ శుక్రవారం కేసముద్రం మండల తహసీల్దార్ వివేక్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల కన్వీనర్ కొమ్ము రామకృష్ణ, బీసీ ఎస్సీ ఎస్టీ జేసి మండల కార్యదర్శి,వడ్డెర సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు చింతల కుమార్, బీసీ,ఎస్సి ఎస్టీ జేఏసీ కమిటీ సభ్యులు కదారి నాగరాజు పాల్గొన్నారు.



# భూములు పంచి పేదల ఆత్మగౌరాన్ని పెంచింది సిపిఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ.

**ఆత్మగౌరవంతో బ్రతికేందుకు త్యాగాలు చేసినవారు అమరవీరులు.**
**బడుగు జీవుల బ్రతుకు మార్పుకు కమ్యూనిజమే ప్రత్యామ్నాయం.**
**కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక బహిరంగ సభలో**
**కా: సాదినేని వెంకటేశ్వరరావు.**



**కొత్తగూడ నవంబర్ 07 (మేజర్ న్యూస్ (సూర్య)**
అమరవీరుల త్యాగాల ఫలితంగానే భూములు సాధించుకొని పేద ప్రజలు ఆత్మగౌరవంతోబతుకుతున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు, ఉద్ఘాటించారు. శుక్రవారం రోజున స్థానిక కొత్తగూడ మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం ఆవరణం ముందు కామ్రేడ్ ఇడంపాక శ్రీశైలం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు అధ్యక్షతన కామ్రేడ్ కృష్ణ స్మారక బహిరంగ సభను నిర్వహించడం జరిగింది. సభకు ముందు కొత్తగూడ మండల కేంద్రంలో భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించి అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ కృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించడం జరిగింది. ఈ యొక్క బహిరంగ సభకు ముఖ్య వక్తగా వచ్చిన కామ్రేడ్,సాధినేనివెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కమిటీ కేంద్ర నాయకులుమాట్లాడుతూ..భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సిపిఐ ఎంఎల్ పార్టీఆవిర్భవించిందని, దున్నేవానికి భూమి కావాలని నినాదంతో నిరంతర పోరాటాన్ని కొనసాగిస్తూ లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు సాధించి పెట్టిందని, భూమి సేద్యం చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తూ ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నారని వారు తెలిపారు. నేటి పాలకులు దేశ సంపదను దళారులుగా మారి బహుళ జాతి కంపెనీలకు దోచిపెడుతున్నారని, ఆ సంపదతో ప్రపంచ కుబేరులుగా మారి రాజకీయ వ్యవస్థని తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారని వారు విమర్శించారు. పేదవాడు రోజురోజుకీ పేదవాడుగా మారుతున్నారని, ఆదాని,అంబానీ లాంటి లాంటివాళ్ళు దేశాన్ని ఏలుతున్నారని వారు విమర్శించారు.



దేశంలో ఉన్న సంపాదనదోపిడీ చేస్తున్న వీరిని ప్రశ్నిస్తున్న వారి పై నిర్బంధం విధిస్తూ, బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల పసిపాప అని చూడకుండా చత్తీస్గఢ్ రాష్ట్రంలో పాలకులు దుర్మార్గంగా చంపి వేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేస్తారు. ఇలా వేలాది మంది అమరవీరులు తమ వేడి నెత్తురు చిందిస్తే ఈ కొద్దో గొప్పో అవకాశాలు పొందుతున్నారని వారు అన్నారు. కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి నుండి మొదలుకొని రామ నర్సయ్య , నీలం రామచంద్రయ్య, జంపాల ప్రసాద్, దొరన్న, ఎల్లన్న గణేషన్న,లింగన్న లాంటి ఎందరో అమరవీరులు ఈ సమాజ మార్పు కొరకు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారు కీర్తించారు. వారి ఆశయ సాధనలో అందరూ ప్రయాణించాల్సిన అవసరం ఉందని, వారి అమరత్వానికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని వారు తెలిపారు. వారి ఆశయ సాధన కోసం పయనించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని వారన్నారు. ఈ సంస్మరణ సభలో బండారి ఐలయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ఏ ఐ కె ఎమ్ ఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, బూర్క వెంకటయ్య, గుజ్జు దేవేందర్ లు ప్రసంగించగా పార్టీ మండల కార్యదర్శి బూర్కా బుచ్చి రాములు, సువర్ణపాక పుల్లక్క కొత్తగూడ మాజీ జెడ్పిటిసి, వజ్జ సమ్మక్క పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి, ఆగబోయిన నర్సక్క, ఇందిర, తాళ్లపల్లి ప్రభాకర్,గుగ్గిళ్ళ వెంకన్న, గజ్జి సోమయ్య, గట్టి సురేందర్, జక్కుల సమ్మయ్య, మంగన్న,పుల్లన్న,అరుణోదయ సాంస్కృతిక సమైక్య డప్పుదళం, కోలాటం మహిళా డప్పుదళం గొంగడి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మరిపెడ,నవంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య):**



అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి టీచర్ ముదిరెడ్డి శ్రీలత అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఓసి అంగన్వాడి సెంటర్ మరిపెడలో ఆషిక్,అస్మ దంపతుల కుమార్తె అనయ అన్న ప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు,చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం ముఖ్యమని, పౌష్టికాహారం తీసుకోవడంతో గర్భిణులు,పుట్టబోయే బిడ్డ, బాలింతలు,చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. పోషకాహారం లోపిస్తే పలు రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో మానసి ఎదుగుదల బాగుండటంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పోషక విలువలు కలిగిన పాలు, గుడ్లు,తాజా ఆకుకూరలు, పప్పు దినుసులు, చిరుధాన్యాలు తదితర ఆహార పదార్థాలను ప్రతి రోజు తప్పక తీసుకోవాలని సూచించారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పిం చాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు,బాలింతలు,చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ప్రశ్నించే గొంతుక సిపిఐ ది

**నెల్లికుదురు నవంబర్7మేజర్ న్యూస్(సూర్య)**



భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం భారత విప్లవోద్యమంలోఎందరో మహనీయులు అమరులైనారనిఅమరవీరుల ఆశయ సాధన కోసం ప్రశ్నించే గొంతుక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీదే అనితొర్రూరుడివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయన్న అన్నారు. అమరవీరుల సంస్కరణసభలలో భాగంగా శుక్రవారం మండలంలోనిరావిరాల క్రాస్ రోడ్డువద్ద కామ్రేడ్ సురేష్,బట్టు అంజయ్య స్తూపం వద్దసిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలోజెండాఎగరవేసిఘననివాళుల ర్పించారు. అనంతరం సాయిలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూఎన్నికల సమయంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రశ్నించే గొంతుకలను నులిమేస్తున్న సందర్భంలోభారతదేశంలోవిప్లవకారుల నుండి నక్సలిజంలేకుండాఅమిత్ షా చేస్తున్నాననిఅన్నిదేశాలలోవాగ్దానాలు చేస్తున్నాడని అన్నారు. పలు దేశాలలో కాల్చి చంపిన హిట్లరేగడగడానికి తనకు తానుకాల్చుకొనిచనిపోయాడని, ఈ దేశంలో దోపిడీ ఉన్నంతకాలంకమ్యూనిస్టు విప్లవకారులు ప్రతిఘటన పోరాటాలు ఉద్యమిస్తూనే ఉంటాయని అన్నారు. ఇటీవల వచ్చిన తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులనుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని అనుకుంటేఎకరానికి 20000 చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అఖిల భారత ౘతుకూలీసంఘండిమాండ్ చేస్తుందనిఅన్నారు. ఈకార్యక్రమంలోసంపత్,శ్రీను సందీప్, వెంకటేష్, వీరన్న,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాను బాధితులకు న్యాయం చేయాలి

**దెబ్బతిన్న దేవాదుల పనులు వేగవంతం చేయాలి: చాడ వెంకటరెడ్డి**

భీమదేవరపల్లి, నవంబర్ 07(మేజర్ న్యూస్ సూర్య):
మొంథా తుపాను ప్రభావంతో హనుమకొండ జిల్లాలో విపరీత నష్టం సంభవించిందని సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. తుఫాను కారణంగా భీమదేవరపల్లి మండలంలో ప్రాణనష్టం, పశు సంపద, పంటలు, రోడ్లు, ఆస్తులు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. శుక్రవారం భీమదేవరపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో దేవాదుల ప్రాజెక్టు గణనీయంగా దెబ్బతిన్నదని, ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వరదలో ప్రాణాలు కోల్పోయిన కొత్తపల్లి గ్రామ కుటుంబానికి ప్రభుత్వ పక్షాన సహాయంగా ప్రకటించిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాకు బదులుగా రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట పొలాల్లో ఇసుక మేటలు చేరి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎకరాకు ప్రకటించిన రూ.10 వేల పరిహారానికి బదులుగా రూ.25 వేల చొప్పున చెల్లించాలని సూచించారు. పశు సంపద నష్టం, గృహ నష్టాలకు కూడా సకాలంలో పరిహారం అందించాలని, ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రభుత్వ ఆధ్వర్యంలో కొత్త ఇండ్లు నిర్మించాలని కోరారు.

కేరళ దేశానికే ఆదర్శం..
పేదరిక నిర్మూలనలో కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం దేశానికి ఆదర్శమని చాడ వెంకట రెడ్డి అన్నారు. కమ్యూనిస్టు పాలన అంటే ఏమిటో కేరళ ప్రభుత్వం చూపించిందని, విద్య, వైద్యం, సుపరిపాలనలో అక్కడి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు మాదిరి నిలుస్తోందని చెప్పారు.

సిపిఐ వందేళ్ల బస్‌జాతకు పిలుపు
సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి మాట్లాడుతూ వందేళ్ల సిపిఐ ఉత్సవాల సందర్భంగా నవంబర్ 18, 19 తేదీల్లో హనుమకొండ జిల్లాలో జరగనున్న రాష్ట్ర బస్‌జాతను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 18న భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామంలో ప్రారంభమై 19న పరకాలలో ముగియనున్న ఈ జాత కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, నాయకులు ఉట్కూరి రాములు, ఎన్.ఎ. స్టాలిన్, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొగల రామచంద్రరెడ్డి, మండల కార్యదర్శి అదరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ లో విజయవంతమైన న్యూరోవాస్క్యులర్ శస్త్రచికిత్స



**వరంగల్, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య**

మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వైద్య బృందం మరోసారి అత్యాధునిక న్యూరో సర్జరీలో గొప్ప విజయాన్ని సాధించింది. 52 ఏళ్ల మహిళా వరలక్ష్మి కి ఎడమ ముందు మెదడు ధమని లో ఏర్పడిన పగిలిన అన్యూరిజం కారణంగా వచ్చిన సబ్-అప్ క్నాయిడ్ హీమరేజ్‌తో అత్యవసర పరిస్థితిలో అక్టోబర్ 12 న ఆసుపత్రికి తీసుకువచ్చారు. రోగి పరిస్థితిని అత్యవసరంగా పరిశీలించిన న్యూరో సర్జరీ విభాగం, డా. టి. సంజయ్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ నేతృత్వంలో అక్టోబర్ 13 న క్రానియోటమీతో అన్యూరిజం క్లిప్పింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్సలో డాక్టర్ సంజయ్ తోపాటు డాక్టర్ యూనీస్, డాక్టర్ కిషోర్, అనస్థీషియా నిపుణుడు డాక్టర్ వాసు ప్రకాష్, క్రిటికల్ కేర్ ఇన్‌చార్జ్ డాక్టర్ లక్ష్మీ దీపక్ పనిచేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని, ఎటువంటి న్యూరోలాజికల్ లోపాలు లేకుండా సాధారణ ఆహారం తీసుకుంటూ పూర్తిస్థాయి కదలికలతో అక్టోబర్ 25న డిశ్చార్జ్ అయినట్టు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ టి. సంజయ్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సుమారు 3.5 శాతం మందిలో మస్తిష్క అన్యూరిజంలు కనిపిస్తాయిని అందులో కేవలం 1 శాతం మాత్రమే ఆంటీరియో సెరిబ్రల్ ఆర్టరీ'లో ఏర్పడుతాయి. ఇవి చాలా అరుదైన, అత్యంత ప్రమాదకరమైన కేసులు. సమయానికి గుర్తించడం, వెంటనే శస్త్రచికిత్స చేయడం ప్రాణాపాయ పునరావృత రక్తస్రావాన్ని నివారించడంలో కీలకం" అని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ వరంగల్ సెంటర్ హెడ్ నమ్రత మాట్లాడుతూ ఇలాంటి అత్యంత క్లిష్ట న్యూరో సర్జరీలను విజయవంతంగా నిర్వహించడం మా వైద్య బృందం నైపుణ్యానికి నిదర్శనం అన్నారు. వరంగల్, పరిసర ప్రాంత ప్రజలకు ప్రపంచస్థాయి న్యూరోసర్జరీ క్రిటికల్ కేర్ సేవలు అందించడానికి మేం కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

# డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపాలి..

## ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే చర్యలు తప్పవు...
## సీఐ సత్యనారాయణ..
## రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన సదస్సు...



**కేసముద్రం,నవంబర్ 7:**

దేశ సరిహద్దులో సైనికుడు ఎంత జాగ్రత్తగా, బాధ్యతతో గస్తీ కాస్తాడో అంతే బాధ్యతగా డ్రైవర్లు వాహనాలు నడపాలని కేసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. ఆదివారం కేసముద్రం సర్కిల్ పరిధిలోని గ్రానైట్ క్వారీ, క్రషర్స్,అగ్రికల్చర్ మార్కెట్,గ్రీన్ ఫిల్డ్ లలో పనిచేయు లారీ డ్రైవర్స్, టిప్పర్ డ్రైవర్స్, హెవీ వెహికిల్ డ్రైవర్స్ కు రోడ్ భద్రత అవగాహన సధస్సు కేసముద్రం పోలీస్ స్టేషన్ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఉత్తర్వులు మేరకు మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి రావు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో భాగంగా శుక్రవారం కేసముద్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ..డ్రైవర్స్ గ్రామీణ ప్రాంతాలలో వెహికల్ నడుపుతున్న పుడు చిన్న పిల్లలను చూసి వెహికల్ నడపాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే వెహికల్ సిజ్ చేసి కోర్టు లో ప్రొడ్యూస్ చేస్తామని హెచ్చరించారు. డ్రైవర్స్ అందరూ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వెహికల్ ఇన్సూరెన్స్ తప్పక కలిగివుండలని తెలిపారు. వెహికల్ కి ఇన్సూరెన్స్ లేకుండా,డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ఆక్సిడెంట్ చేసి ఎవరి మరణానికైనా కారణం అయితే 104 బిఎన్ఎస్ ఆక్ట్ ప్రకారం 10 సంవత్సరాలు శిక్ష గల సెక్షన్స్ యందు కేసు నమోదు చేసి రిమాండ్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్, ఓనర్స్ మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనలకు లోబడి ఉండాలని సీఐ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం లో కేసముద్రం ఎస్ ఐ లు క్రాంతి కిరణ్, నరేష్, నెల్లికుదురు ఎస్ఐ రమేష్, ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం,

**పెద్దవంగర, నవంబర్ 7, (సూర్య న్యూస్):**



రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దవంగర మండల ఏపిఎం పాష అన్నారు. పెద్దవంగర మండలం వడ్డేకొత్తపల్లి గ్రామంలో సాయిబాబా గ్రామైక్య సంఘం (ఐకెపి) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం పాష రిబ్బన్ కట్ చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తూర్పారబట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, తేమశాతం ఎక్కువగా లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు నిర్వహణ సక్రమంగా ఉండాలని అందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఐకెపి నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేష్, సిసిలు సుజాత, సుధాకర్, సిఏ బందు నిర్మల, సంఘం అధ్యక్షురాలు బొల్లు యశోద, ఉప్పమ్మ, నాయకులు ముత్తినేని శ్రీనివాస్, బొల్లు వెంకన్న, బండారు వెంకన్న, కేశబోయిన మాధవి, బందు సత్యనారాయణ, ధరావత్ రవి, రైతులు బండారి నారాయణ, మచ్చ లింగయ్య, దంతాలపల్లి సుందర్, గుగులోతు యాకన్న, పల్లె మల్లేష్, శివరాత్రి సంపత్, సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో వందేమాతరం సామూహిక గీతాలాపన

**ఆత్మకూరు, నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య):**



మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ వందేమాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా వందేమాతర గీతాన్ని సామూహికంగా గానం చేశారు. మండల కేంద్రంలోని టీఎస్ ఆర్టీసీ కంట్రోలర్ పసునూరి రవీందర్ సామాజిక ఉద్యమ కెరటం జన్ను కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామూహిక జాతీయ గీతాలాపన చేయడమంటే మనమంతా కలిసి మెలిసి జీవించాలి ,లౌకికతత్వ భారత్ ను చెక్కుచెదరనియకుండా చూడడం కోసం ప్రతిన చేయడమే అవుతుందని, దేశ స్వావలంబన ఆర్థికాభివృద్ధి,యువతతో దేశ పునర్నిర్మాణం, మత సామరస్యాన్ని పకడ్బందీగా పునః ప్రతిష్టించడం చేయాలని,భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధిస్తూ దేశం ఐకమత్యంగా వర్ధిల్లే విధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జాతీయ గీతాలాపన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లపల్లి మహేందర్ ,పెరుమాండ్ల ప్రభాకర్, సముద్రాల సాంబయ్య, భయ్యా రాంబాబు, విద్యార్థినీ ,విద్యార్థులు మహిళలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# అండర్ 17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన జెడ్ పి హెచ్ ఎస్ పోగుళ్లపల్లి విద్యార్థిని రెడ్డబోయిన హర్షిత

**కొత్తగూడ నవంబర్ 07 (మేజర్ న్యూస్ (సూర్య)**



ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ములుగు జిల్లాలోని పాలంపేటలో గురువారం రోజున జరిగినాయి .ఈ పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్. పోగుళ్లపల్లి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని రెడ్డబోయిన,హర్షిత మహబూబాబాద్ జిల్లా జట్టు తరపున పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచినందున రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనది. ఈ పోటీలు ఈ నెల 8, 9, 10 నవంబర్ మాసంలో పినపాక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగబోతున్న అండర్ 17 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనది. ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు సిహెచ్ విష్ణువర్ధన్ రావు విద్యార్థిని ప్రతిభను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నెల్లుట్ల.భాస్కర్ , ఎం సుమన్, డి. సుధాకర్ ,ఏం .రాజ్ కుమార్, ఎండి పాషా మియా వి .నరసయ్య ఓ. సాంబయ్య, ఏ .వసంత, జమ్మేలాల్, బి. శ్రీలత, వి .మాధవి మరియు వి .మదన్మోహన్, గ్రామస్తులు అభినందించారు.



# నూతన లేబర్ పాలసీ రాజ్యాంగ విరుద్ధం

## కార్మికులను బానిసలుగా మార్చేందుకే శ్రమశక్తి నీతి... సీఐటీయూ జాతీయ కోశాధికారి సాయిబాబు..




**మహబూబాబాద్ నవంబర్ 07మేజర్ న్యూస్ (సూర్య)జీ**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం శ్రమశక్తి నీతి, 2025 పేరుతో తెచ్చిన నూతన లేబర్ పాలసీ రాజ్యాంగ విరుద్ధమని,ఇది కార్మికులను బానిసలుగా మార్చేందుకు కుట్ర అని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జగన్నాథం భవనంలో అక్టోబర్ విప్లవ108వ వార్షికోత్సవాల నేపథ్యంలో, సిఐటియు జిల్లా 4వ మహాసభల సందర్భంగా నూతన లేబర్ పాలసీ - కార్మిక వర్గంపై ప్రభావం" అనే అంశంపై జిల్లా స్థాయి సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మరిన్ని లాభాలు పెంచేందుకు శ్రమ శక్తి నీతి,2025 పేరుతో నూతన కార్మిక విధానాన్ని అక్టోబర్ 8న పబ్లిక్ డొమైన్ లో పెట్టిందని తెలిపారు. ఈ నూతన కార్మిక విధానం రాజ్యాంగంలోని సామాజిక న్యాయం, సమానత్వం, శ్రమకు తగిన గౌరవం లాంటి అంశాలకు విరుద్ధంగా ఉందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న కోట్లాదిమంది కార్మికులకు సంబంధించిన అంశాలను కార్మిక సంఘాలతో సంప్రదించకుండా ఏకపక్షంగా తేవడం అప్రాజస్వామిక చర్యని తెలిపారు.దేశంలో నిర్మాణరంగ కార్మికులకు చట్టాలు అమలు కావడం లేదని, రవాణా రంగ కార్మికులకు నిర్దిష్ట పనిగంటలు లేకుండా పోయాయని, హమాలీ ఇతర అసంఘటిత కార్మికుల సంక్షేమానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని, స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు కావడం లేదని ఆరోపించారు.నూతన కార్మిక విధానం ప్రకారం నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే కుట్ర దాగి ఉందని పేర్కొన్నారు.అక్టోబర్ విప్లవం అనేక అంశాలకు స్ఫూర్తినిచ్చిందని, అనేక విజయాలను సాధించిందని, అక్టోబర్ విప్లవ స్ఫూర్తితో ఈ ప్రమాదకర కార్మిక వ్యతిరేక చర్యలపై సమరశీలంగా పోరాడాలని పిలుపునిచ్చారు. యూనియన్ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర, అఖిల భారత స్థాయి వరకు సీఐటీయూ మహాసభలు 2026 జనవరి లోపు జరుగనున్నాయని తెలిపారు.ఈ మహాసభల్లో లేబర్ కోడ్ ల రద్దుకై, కార్మిక హక్కుల పరిరక్షణకై, కార్మిక చట్టాలు అమలుకై తగిన కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్,రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు,బిల్డింగ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ రావు,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు,జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, దుండి వీరన్న, పోతుగంటి మల్లయ్య, ధార స్నేహబిందు, వెలిశాల సుధాకర్, జల్లే జయరాజు, తోట శ్రీనివాస్, వెన్ను మోహన్, గ్యారే కోటేశ్వరరావు, పాలబిందెల మల్లయ్య, వాసం దుర్గారావు,సరోజ, మంగమ్మ,భారతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిల భద్రతే షీ టీం ధ్యేయం...




## సీ టీం ఎస్ఐ సునంద..

**మహబూబాబాద్ నవంబర్ 07మేజర్ న్యూస్ (సూర్య)**
విద్యార్థినిల భద్రతే షీ టీం ధ్యేయం అని షీ టీం ఎస్ఐ సునంద అన్నారు.శుక్రవారం జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు రూరల్ పిఎస్ పరిధిలోని గౌతమి జూనియర్ కాలేజ్, మార్గదర్శి బీఈడీ కళాశాలలో షీ టీం, భరోసా,ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు
చదువు మీద దృష్టి పెట్టాలని,చెడు ఆలోచనలకు తావివ్వకూడదని, అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని అన్నారు. అంతేకాకుండా ఎవరైనా వేధింపులకు గురి చేస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు.మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని,అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు అత్యవసర నెంబర్ 100, షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ 1930 లకు ఫోన్ చేయాలని కోరారు.ఈ సందర్భంగా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం,మహిళా,బాలల రక్షణ చట్టాలు గురించి భరోసా సెంట్రల్ కోఆర్డినేటర్ జోష్ణ వివరించారు.ఈ కార్యక్రమంలో గౌతమి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపల్ అరుణ్ కుమార్, మార్గదర్శి బీఈడీ కాలేజ్,గౌతమీ జూనియర్ కాలేజ్ అధ్యాపక సిబ్బంది,200 మంది విద్యార్థిని,విద్యార్థులు,షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, రమేష్, పార్వతి,సౌభాగ్య, భరోసా సిబ్బంది రేణుక తదితరులు పాల్గొన్నారు.




# వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమం..



**జనగామ టౌన్ నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) :**
జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక అగాపే గుడ్ షెపర్డ్ హై స్కూల్ నందు విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయ బృందం సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాను పట్టుకుని దేశభక్తి ఉత్సాహంతో జాతీయ గీతాన్ని ఆలపించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జాతీయ భావం మరియు జాతీయ గీతాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా 150 ఏళ్లు పూర్తి చేసుకున్న మన జాతీయ గీతం వందేమాతరం చరిత్రను వివరించి విద్యార్థులను ప్రబోధించారు.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి కె. జయమణి జాన్,హెడ్‌మాస్టర్ టీ.రాజు,ఇంచార్జ్ వి.శ్రీనివాస్, నందకిశోర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత..

**మహబూబాబాద్ నవంబర్ 07మేజర్ న్యూస్(సూర్య)**
మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు మాధవన్న కాలనీకి చెందిన బందెల ఏసు ఇటీవల మరణించారు.శుక్రవారం బిజేపి పార్టీ జిల్లా,మండల కమిటీ సభ్యులు ఏసు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,50కేజీల బియ్యంను అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మాలోతు బాలు నాయక్, వెన్నమల్ల అజయ్,ధారా ఇందు భారతి,రేష్మ మ,చుక్క శ్యాం ప్రసాద్,గుజ్జు కృష్ణవేణి,యాకన్న,రవి యాదవ్,శంకర్ నాయక్,సంపత్,అజ్మీరా శ్రీకాంత్ తేలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం సామూహిక గీతాలాపన

**దంతాలపల్లి, నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య):**
మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ వందేమాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఆ గీతాన్ని సామూహిక గానం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద తహసిల్దార్ సునీల్ రెడ్డి,ఎస్సై పిల్లల రాజు ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు,సిబ్బంది,పాఠశాల విద్యార్థులు,స్థానికులతో కలిసి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామూహిక జాతీయ గీతాలాపన చేయడమంటే మనమంతా కలిసి మెలిసి వర్ధిల్లాలి ,లౌకికతత్వ భారత్ ను చెక్కుచెదరనియకుండా చూడడం కోసం ప్రతిన చేయడమే అవుతుందని, దేశ స్వావలంబన ఆర్థికాభివృద్ధి,యువతతో దేశ పునర్నిర్మాణం, మత సామరస్యాన్ని పకడ్బందీగా పునః ప్రతిష్టించడం చేయాలని,భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధిస్తూ దేశం ఐకమత్యంగా వర్ధిల్లే విధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జాతీయ గీతాలాపన చేయాలని కోరారు



# నిరుపేద కుటుంబానికి 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన నాగపురి కిరణ్ కుమార్



**బచ్చన్నపేట నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య )**

బచ్చన్నపేట మండల కేంద్ర నిరుపేద దళిత కుటుంబానికి చెందిన రాగిశెట్టి కిషన్ కు , అనారోగ్యంతో వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి 60,000 రూపాయలను మంజూరు చేయించడం జరిగింది. ఇట్టి మంజూరైన చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సిఎంర్ఫ్ చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి అలాగే మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, జనగామ జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జయా మల్లేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా రజక చైతన్య సంఘం అధ్యక్షులు ఎద్దునూర్ రవీందర్ ,బచ్చన్నపేట మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇస్మాయిల్, జనగామ జిల్లా మాజీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిర్రా హనుమంత రెడ్డి, యూత్ నాయకులు బాల్నే నరేష్,లింగాల రాజేందర్ రెడ్డి, లింగాల వెంకట్ రెడ్డి, ఉదయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి తీసుకునే కొత్త జీవితం లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ఆశాకిరణం

**డాక్టర్ వడ్డెపల్లి చెతన్ రావు, కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్,**

**డాక్టర్. మంజునాథ్ బలే, రోబోటిక్ మినిమల్లీ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జన్.**

**హనుమకొండ టౌన్, నవంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య,**

మందులతో నియంత్రించలేని తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ జీవం తిరిగి ఇచ్చే వైద్య పద్ధతి. ఇందులో దెబ్బతిన్న ఊపిరితిత్తులను బ్రెయిన్‌డెడ్ దాతల ఆరోగ్యకరమైన ఊపిరితిత్తులతో మార్చి రోగులు తిరిగి స్వేచ్ఛగా శ్వాసించ గలుగుతారని డాక్టర్ వడ్డెపల్లి చెతన్ రావు కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ యశోద ఆసుపత్రి అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రం యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారతదేశంలో ఈ రంగంలో ఇటీవల సంవత్సరాల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రులు దేశంలోనే ప్రముఖ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా ఎదిగాయని ఇక్కడ పల్మనరీ ఫైబ్రోసిస్, కప్డ్, బ్రాంకీక్టాసిస్, పోస్ట్-కోవిడ్ లంగ్ డ్యామేజ్ వంటి సంక్లిష్ట వ్యాధులకు విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు నిర్వహించినట్లు తెలిపారు.ఇందులో ఒక చారిత్రాత్మక ఘట్టంగా, యశోద ఆసుపత్రులు భారతదేశంలో మొదటిసారిగా పారాక్వాట్ వల్ల జరిగిన ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్‌కి విజయవంతమైన లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. మరో విశేష ఘట్టంగా 12 సంవత్సరాల వయస్సు గల బాలుడు పారాక్వాట్ కారణంగా ఊపిరితిత్తుల నష్టం పొందిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా విజయవంతంగా లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ పొందినట్లు తెలిపారు. ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత సంరక్షణ చాలా ముఖ్యం అని ,ఇన్ఫెక్షన్, నియంత్రణ, క్రమం తప్పని ఫాలోఅప్‌లు, పునరావాసం మానసిక ప్రోత్సాహం దీర్ఘకాల ఫలితాలకు కీలకమని పేర్కొన్నారు. చాలా మంది రోగులు ఇప్పుడు సాధారణ జీవితానికి తిరిగి వచ్చి విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితాన్ని ఆనందంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. అయితే ఈ అద్భుతాల వెనుక అవయవదానం అత్యంత ముఖ్యమైనది. ఒక్క దాత ఎనిమిది ప్రాణాలను రక్షించగలడు. ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాలనే సంకల్పం తీసుకుంటే మరెంతోమందికి జీవనావకాశం లభిస్తుందని అన్నారు. కార్యక్రమం భలే మంజునాథ్ సర్జన్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ, హాస్పిటల్ సిబ్బంది సాయి వెంకట, మద్దు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.







## వందేమాతరం యువత మనసుల్లో సాంస్కృతిక జాతీయ వాదాన్ని నింపుతుంది

**కమలాపూర్ నవంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య :-**



బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన మహోజ్వల మంత్రం వందేమాతరం అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది గీతాపాలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1875 నవంబర్ 7 న బంకించంద్ర చటర్జీ ఈ గీతాన్ని రాశారని ఆయన ఈ గీతంతో దేశ పౌరులు స్వతంత్రం కోసం అనేక పోరాటాలు చేశారని ఆ పోరాటంలో ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. వందేమాతరం ఎంతమాత్రం పాట కాదని భారతీయ సమిష్టి స్వరమని పేర్కొన్నారు. మొద్దు నిద్రలో ఉన్నవారినైనా మేల్కొల్పే శక్తి వందేమాతరానికి ఉందని తెలిపారు. వందేమాతరం వచ్చి 150 ఏళ్లు కావడం గర్వించదగ్గ విషయమన్నారు. దేశం కోసం బాగు కోసం మా బాధ్యతగా వైద్య వృత్తిలో అనేక సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భానుచందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా వందేమాతర దినోత్సవం..

**కేసముద్రం,నవంబర్ 7:**

జాతీయ గేయం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో వందేమాతర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థు లు సామూహికంగా వందేమాతర గేయాన్ని ఆలపించి దేశభక్తి వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..వందేమాతరం భారత జాతి ఉనికి, స్వాభిమానం, స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన గీతం అని, ఇది కేవలం పాట కాదు, ఇది మన జాతి ఆత్మ అని, బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయులు రాసిన ఈ గీతం ఆజాదీ ఉద్యమంలో దేశమంతా జ్వాలలా వ్యాపించి స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు వందేమాతర గీతంలోని ప్రతి పదం వెనుక ఉన్న దేశప్రేమను అర్థం చేసుకోవాలని,దేశభక్తి విలువలను జీవితంలో ఆచరణలో పెట్టాలని పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించి ఎంపీడీవో వేదవతి

**పాలకుర్తి నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)**



పాలకుర్తి మండలం తీగారం గ్రామంలో పాలకుర్తి ఎంపీడీఓ వేదవతి ఆకస్మికంగా ఇందిరమ్మ ఇళ్ల లను పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న ప్రైమరీ స్కూల్లో టీచరు మరియు పిల్లలతో పాఠశాల యొక్క స్థితిగతులను చర్చించి పిల్లలతో ఆంగ్ల పాఠ్యాంశాన్ని చదివిస్తూ వారి యొక్క పఠన సామర్థ్యాన్ని తెలుసుకుని ఉపాధ్యాయురాలికి తగుసూచనలు చేయడం జరిగింది. గ్రామంలోని పారిశుధ్యం ,త్రాగునీరు ,వీధి దీపాలు మొదలగు వాటినీ పరిశీలించడమైనది. అంగన్వాడి కేంద్రంలో టీచర్, ఆయా రిటైర్ అయ్యి ఉన్నందున ఐసిడిఎస్ వాళ్ళతో మాట్లాడి ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని తెలపనైనది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ రోహిత్ , పంచాయతీ కార్యదర్శి బక్క మహేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట నవంబర్ మేజర్ న్యూస్ (సూర్య)**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పసుల కనకయ్య రేణుక గార్ల కూతురు నికిత నవీన్ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికానుకగా 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ పెళ్లికి హాజరైన వారిలో మాజీ ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు, శ్రీధర్, కుందారపు శంకరయ్య,తెలు శ్రీనివాస్, కొండి ఉప్పల్ రెడ్డి, పసుల కమలాకర్ ,తేలు కిష్టయ్య,పసుల కృష్ణ, పిట్టల బాలరాజు,పసుల రమేష్ ,డాక్టర్ వెంకటేశం ఏనుగుల రమేష్,కుందారం దశరథ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు

**ఆత్మకూరు నవంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య)**



ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో ఆరేపల్లి వాడలో పాత పోస్ట్ ఆఫీస్ దగ్గర ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలు ప్రజలు నడిచే దారిలో విద్యుత్ తీగలు క్రిందకు వేలాడడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు .అటువైపు నుంచి వెళ్లాలంటే విద్యుత్ ప్రమాదాల బారిన పడవలసిందే .వర్షం వచ్చినప్పుడు ఈదురు గాలులు రావడంతో విద్యుత్ వైర్లు చాలా క్రిందికి వేలాడుతున్నాయి , అటువైపు మనుషులు వెళ్లాలంటే ఆ విద్యుత్ వైర్లు తాకే ప్రమాదం ఉందని అంటున్నారు ప్రమాదాలు జరిగితే గాని అధికారులు పట్టించుకోరా పట్టించుకునే పరిస్థితి లేదా అని విద్యుత్ అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు ,ఎంతో కాలం నుంచి ఈ విద్యుత్ వైర్లు చాలా క్రిందికి వేలాడుతూనే ఉన్నాయి. అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడడం లేదని పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా గానీ వారు పట్టించుకోవడంలేదని ప్రజలు విద్యుత్ అధికారులపై కాలనీవాసులు మండిపడుతున్నారు ఇప్పటికైనా ఈ విద్యుత్ వైర్లను సరిచేసి మాకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆ కాలనీవాసులు కోరుతున్నారు.

# పిట్టల మల్లయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నల్లబెల్లి, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య,**



వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల మల్లయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మరణించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మల్లయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, నల్లబెల్లి పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పాండవుల రాంబాబు ముదిరాజ్, మాజీ యంపిటిసి జన్ను జయరావ్, బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు నాగెల్లి శ్రీనివాస్, డ్యాగల రామ్ చరణ్ సాయి, పాండవుల సుభాష్, పాండవుల వెంకటేశ్వర్లు, గొర్రె ప్రభాకర్, ముత్యాల కమల్, పిట్టల రమేష్, హరీష్, యశ్వంత్ లు పూలు వేసి నివాళులు అర్పించారు.

## తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతర జాతీయ గేయం

**నల్ల బెల్లి నవంబరు 7 మేజర్ న్యూస్ సూర్య**

నల్లబెల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతర గీతానికి 150 ఏళ్ల వేడుకలు వందేమాతరం రచన పూర్తయి 150 ఏళ్లు అయిన సందర్భంగా నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో వందేమాతర ఆలాపన గేయం ఘనంగా ఆలకించారు. రెవెన్యూ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయం పాడారు. వందేమాతరం వంటి జాతీయ గేయాలు దేశ ప్రేమకు ప్రతికలని యువత వీటిని స్ఫూర్తిగా పొందాలని ఎమ్మార్వో ముప్పు కృష్ణ అన్నారు



# క్విజ్ పోటీల ద్వారా విజ్ఞానం పెంపొందుతుంది.

**హసన్ పర్తి, నవంబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య).**



విద్యార్థులు క్విస్ పోటీల్లో పాల్గొనడం ద్వారా వారిలో విజ్ఞానం పెంపొందించుకోవచ్చని వరంగల్ నిట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.ఉదయ్ కుమార్ అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్లో, ట్రై సిటి విద్యార్థులకు క్విస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయంత్రం జరిగిన బహుమతి ప్రధాన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయ్ కుమార్ మాట్లాడుతూ..మానవ మేధస్సు ఎంతో గొప్పదని సూపర్ కంప్యూటర్లను సైతం నడిపించేది మనిషి మీదసే అని ఆయన అన్నారు. బి.వి.పి అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన బి.వి.పి సౌత్ రీజినల్ సంస్కార్ కన్వీనర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల కెరీర్ను మెరుగుపరచుకోవటానికి భారద్వికాస్ పరిషత్ క్విజ్ పోటీలు దోహత పడుతున్నాయి అన్నారు. ఈ పోటీలలో ఒక్కో పాఠశాల నుండి నలుగురు విద్యార్థుల చొప్పున 11 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నట్లు కార్యదర్శి కే.సత్యనారాయణ అన్నారు. ఈ క్విజ్ పోటీలకు క్విజ్ మాస్టర్లుగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రజ్ఞ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వివేకానంద ప్రసాద్, బి వెంకట్ రెడ్డి, బిసి రామారావు, పాఠశాల డైరెక్టర్ పి. వెంకటరమణ పాల్గొన్నారు."విజేతల వివరాలులి.. సీనియర్స్ విభాగంలో శారదా హై స్కూల్ ప్రథమ, ఆక్స్ఫర్డ్ హై స్కూల్ ద్వితీయ, డిఫాడిల్ హై స్కూల్ తృతీయ బహుమతులు సాధించారు. జూనియర్స్ విభాగంలో శారదా హైస్కూల్ ప్రథమ, స్టాండర్డ్ హై స్కూల్ ద్వితీయ, రిషి హై స్కూల్ తృతీయ బహుమతులు సాధించారు.



# వందేమాతరం 150 వార్షికోత్సవం, చరిత్రకు నమస్కారం...

**లింగాలఘణపురం నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) :**



వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా లింగాలఘణపురం ఎమ్మార్వో ఆఫీస్ లో వందేమాతరం గేయాన్ని ఎమ్మార్వో రవీందర్, డిటీ షాకీర్ సహా ఇతర అధికారులు ఉద్యోగులు వందేమాతరం గేయాన్ని కార్యలయం లో ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రవీందర్ మాట్లాడుతూ 1875 నవంబర్ 7 న బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి పునాది వేసిందని,దేశ ప్రజలలో దేశభక్తిని స్ఫూర్తిని నిలిపిందని ఈ రోజు ప్రతి భారతీయుడికి ఒక చిరస్మరణీయ సందర్భమని అన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్,ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి.

**కొత్తగూడ నవంబర్ 07 (మేజర్ న్యూస్ (సూర్య)**




విద్యార్థులకు చెందాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు దేవేందర్ ఆద్వర్యంలో విద్యార్థులుశుక్రవారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలీ అని,గత కొన్ని నెలలుగా, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. నిధుల విడుదలలో ఆలస్యం కారణంగా కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై ఫీజుల కోసం ఒత్తిడి చేస్తున్నాయని, సర్టిఫికెట్లను ఆపుతున్నాయని డీఎస్ఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని వారు పేర్కొన్నారు. అనంతరం ఈ సందర్భంగా డీఎస్ఎఫ్ఐ నర్సంపేట నాయకులు మాట్లాడుతూ, “ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువు మానేయాల్సిన పరిస్థితి వస్తోంది. పెండింగ్ నిధుల కోసం విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే గారు వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, తక్షణ పరిష్కారం చూపాలి. లేనిపక్షంలో, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తాం” అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజేష్, కుమార్,వినయ్, సంతోష్,అశోక్,చేతన్, ప్రసాద్, దేవ్,చరణ్, అజయ్,విద్యార్థులు పాల్గొన్నారు

## వందేమాతరం భారత్ కు రక్షణ కవచం

**దంతాలపల్లి,నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య):**



వందేమాతరం గేయం భారతదేశానికి రక్షణ కవచం లాంటిదని కుమ్మరికుంట్ల ఎంపీపీ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు బూర్గుల రవి అన్నాడు. శుక్రవారం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక గేయాలపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటల్లో బంకింమ్ చంద్ర చటర్జీ గూర్చి కవిత రాశాడు. అయ్యా... బంకించంద్రుడా...! వందేమాతరం సుజలాం సుఫలాం అంటూ ఎంతో గొప్ప పాటను భారతమ్మకు రక్షణ కవచంగా అందించినారు. ధవళ రవికిరణ ప్రతాపమై ధవళ జాతీయుల కుత్తుకలు తెగ నరికిన వజ్రాయుధం నీ పాట. పంచ పైకెగగట్టి కాశపోసి పిడికిలి బిగించి కదన రంగాన ఉరకలేసింది నీ పాట. తెల్లవాని తెల్ల లాగులు తడిసిందాక తరిమికొట్టిన తురుపు ముక్క నీ పాట. వందేమాతరం అంటూ గాండ్రించి శత్రువుల వెన్ను లో వణుకు పుట్టించిన బెబ్బులి నీ పాట. భరత వీరుల నుదిటి తిలకమై సకల ప్రజలు సంఘటితం చేసింది నీ పాట నిత్యం బడి బాలల నోట వసంత కోకిల పాటై నూటాయేబది వసంతాలు పూర్తి చేసుకుంది నీ పాట. భావితరాలకు బతుకు బాటలు వేసి గుండె ధైర్యాన్నిచ్చే వెలుగు దివిటీ నీ పాట. అయ్యా... బంకించంద్రుడా..! నీ పాటకు వందేమాతరమన్న ఈ మాటకు సదా సాష్టాంగ ప్రణామం అని కొనియాడు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, శ్రావణి, రోజా కుమారి,విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి, మార్కెట్ వైస్ చైర్మన్

**లింగాలఘణపురం నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) :**



లింగాలగణపురం మండలం వడిచర్ల గ్రామ శివారు నక్షత్ర గార్డెన్ నందు కుటుంబ సమేతంగా మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి , జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ కుమార్ వనపర్తి గ్రామానికి చెందిన పప్పు సంపత్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారితో పాటుగా పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ




**భీమదేవరపల్లి, నవంబర్ 07(మేజర్ న్యూస్ సూర్య):**

టి. సాట్, జి హెచ్ ఎం గ్రూప్ నిర్వహించిన వ్యాసరచన, వకతృత్వ పోటీలలో భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు అక్షిత, వేద వర్షిని ఉత్తమ ప్రతిభ చూపించి శుక్రవారం ద్వితీయ బహుమతులను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి విద్యార్థినులను అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయాలు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని హెచ్ఎం అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా వందేమాతరం ప్రోగ్రాం

**బచ్చన్నపేట నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య)**




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు వందేమాతరం రచించి 150 సంవత్సరాలు ఆయన సందర్భంగా బచ్చన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో వందేమాతరం ప్రోగ్రాం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సృజన,సి హెచ్ సి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్, దీప్తి,అరుణ, ఉమా, ఆదిలక్ష్మి ప్రసన్న కృష్ణ, కాంతి స్వరూప్మరియు సూపర్వైజర్ అనురాధ అనామిక ఫార్మసిస్ట్ శ్రీనివాస్ సుకన్య పాల్గొన్నారు.

## వందే మాతరం గీతానికి వందనం -150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక వందనం,

**పెద్దవంగర: నవంబర్ 7: (సూర్య న్యూస్ ):**



వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలో ప్రభుత్వ కార్యాలయాల్లో వందేమాతర గీతాన్ని ఆలపించారు. శుక్రవారం తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో మహేందర్, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో వేణుమాధవ్, వందేమాతర గీతాన్ని ఆలపిస్తూ దేశ ఐక్యతను చాటుతూ, దేశ సమైక్యతను కాపాడుతూ, ప్రతి ఒక్కరూ వందేమాతర గీతాన్ని ఆలపించాలని సూచిస్తూ, వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 2025 నవంబర్ 7 నుండి డిసెంబర్ 7 వరకు 2026 డిసెంబర్ 7 వరకు వందేమాతరం ఉత్సవాలను నిర్వహించబోతున్నామని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి 14 రోజుల రిమాండ్

**భీమదేవరపల్లి, నవంబర్ 07 (మేజర్ న్యూస్ సూర్య):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న స్టాలిన్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడికి న్యాయస్థానం 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లు ముల్కనూర్ ఎస్ఐ రాజు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే హసన్పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన భాను తన కూతురు ఆఫ్రాజ్, మనమరాలు సిద్ధికి పై తన అల్లుడు స్టాలిన్ హత్యాయత్నం చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై భాను ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి, విచారణ అనంతరం స్టాలిన్‌ను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజులపాటు రిమాండ్ విధించింది.